ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఫార్మా ఎగుమతులు..
రూ.2.32 లక్షల కోట్లు

గురువారం 25 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 34 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

కేసీఆర్.. కాళేశ్వరంలోనే చర్చ పెడదామా?

మీరు కట్టిన ఆ అద్భుతమేంటో చూసి వద్దాం
కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులెలా ఉన్నాయో చూద్దాం
అసెంబ్లీకి రారుగానీ.. టీవీలో 4 గంటలు సొల్లు
బీఆర్ఎస్‌కు ఎక్కడైనా డిపాజిట్ వస్తుందా?
రామప్ప శివుడు, సమ్మక్క, సారలమ్మ సాక్షిగా..
పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా
హరీశ్.. రాజీనామా పత్రంతో సిద్ధంగా ఉండు
బిడ్డ బెయిల్ కోసం బీజేపీకి సికింద్రాబాద్ తాకట్టు
మతచిచ్చు పెట్టి గెలవాలని చూస్తున్న బీజేపీ
రాజ్యాంగంపై ప్రమాణం చేసి.. ప్రధాని పచ్చి అబద్ధాలు మాట్లాడడం మంచిదా?
ఒకరి ఆస్తిని మరొకరు ఎలా గుంజుకుంటారు?
హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు కిషన్‌రెడ్డి, కేటీఆర్ సిద్ధమా?: రేవంత్‌రెడ్డి
వరంగల్, సికింద్రాబాద్ సభల్లో సీఎం వ్యాఖ్యలు

వరంగల్/హైదరాబాద్ , ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): 'కాళేశ్వరం పోదాం... అక్కడే నీవు కట్టిన అద్భుతమేందో.. ఆ అద్భుతం తెలంగాణకు ఏ రకంగా ఉపయోగపడుతుందో చర్చ పెడదాం రా..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ చేశారు. నిపుణులు, మేధావులను కూడా వెంట తీసుకెళదామని, అందుకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలిందని, మేడిగడ్డ మేడిపండు అయిందని, సుందిళ్ల సున్నమైందని, అన్నారం ఆకాశంలో కలిసిందని, పదేళ్లు అవకాశమిస్తే ఆయన కట్టింది ఇదీ అని ఎద్దేవా చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, మీరు కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో చూసొద్దాం రమ్మని' సవాల్ చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండలో జరిగిన కాంగ్రెస్ జనజాతర సభలో, సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్ నామినేషన్ దాఖలు సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మడికొండలో ఆయన మాట్లాడుతూ.. మామా అల్లుళ్లు కేసీఆర్, హరీశ్‌రావు తోకతెగిన బల్లుల్లా ఎగిరిపడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీకి రారు గానీ.. టీవీ చానల్‌లో మాత్రం నాలుగు గంటలు సొల్లు చెప్పారని విమర్శించారు.

ఇంటర్ ఫలితాల్లో
బాలికలదే హవా

ఫస్ట్, సెకండియర్‌లో వారిదే పైచేయి
ఫస్టియర్‌లో 60.01శాతం, సెకండియర్‌లో 64.19%ఉత్తీర్ణత
'ఏ' గ్రేడ్‌లోనే అత్యధికుల పాస్ ఫలితాల్లో రంగారెడ్డి, ములుగు టాప్
మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. అత్యధికులు 'ఏ' గ్రేడ్‌లోనే పాసయ్యారు. ఫస్టియర్‌లో 60.01% , సెకండియర్‌లో 64.19% ఉత్తీర్ణత నమోదైంది. సెకండియర్‌లో ఉత్తీర్ణతశాతం పెరిగింది. ఫస్టియర్‌లో మూడేండ్లుగా తగ్గుతూ వస్తున్నది. జిల్లాల వారీగా..
ఫస్టియర్‌లో రంగారెడ్డి జిల్లా 71.7శాతం ఉత్తీర్ణతతో ప్రథమస్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58%తో ద్వితీయ స్థానంలో, ములు గు జిల్లా 70.01%తో తృతీయ స్థానం లో నిలిచాయి. కామారెడ్డి (44.29%), నారాయణపేట(53.61%),

హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): ఎప్పటిలాగే ఈసారి కూడా ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలు అదుర్స్ అనిపించారు. ఫస్టియర్, సెకండియర్‌లోనూ బాలికలే పైచేయి సాధించారు. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, కామారెడ్డి అట్టడుగున నిలిచింది. సెకండియర్‌లో ములుగు జిల్లా టాప్‌లో ఉండగా, సూర్యాపేట చివరి స్థానంలో నిలిచింది. బుధవారం నాంపల్లిలోని



12 సీట్లిస్తే.. సర్కారు మెడలు వంచుతా

జనం తరఫున పోరాడి.. పనులు చేయిస్తా
కాంగ్రెస్‌తో ప్రజలకు పంచాయితీ పడింది
అడ్డగోలుగా హామీలిచ్చి.. ఒక్కటీ నెరవేర్చలేదు
తెలంగాణకు మొదటి నుంచీ కాంగ్రెస్సే శత్రువు
సాగర్ ఆయకట్టును ఎండబెట్టిన దద్దమ్మలు వీళ్లు
జైళ్లు, తోక మట్టలకు కేసీఆర్ భయపడతాడా?
అంబేడ్కర్ జయంతి రోజు కనీసం దండ వేయని ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు
మిర్యాలగూడలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

నల్లగొండ, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) : 'అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య పంచాయితీ పడింది. దీన్ని తీర్చే పెద్ద ఎవరు..? బీఆర్ఎస్.. కేసీఆరే కదా..? మాయమాటలు చెప్పి నాపై నిందలు వేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నదేమీ లేదు. ప్రజలకు న్యాయం జరగాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పని చేయించాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు శక్తినివ్వాలి. ఈ ఎన్నికల్లో 12 సీట్లు గెలిపిస్తే భూమిని, ఆకాశాన్ని ఏకం చేసి జనం తరఫున పోరాడుతా" అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేపట్టిన ఆయన.. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరి చౌటుప్పల్ , నల్లగొండ, తిప్పర్తి, మాడ్గులపల్లి మీదుగా మిర్యాలగూడ చేరుకున్నారు.

నామినేషన్లకు నేడే ఆఖరు
ఇప్పటివరకు 478మంది దాఖలు
నేడు కేంద్ర ఎన్నికల పరిశీలకుల రాక

హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) : లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల గడువు గురువారం ముగియనుండగా మంగళవారం నాటికి మొత్తం 478 మంది అభ్యర్థులు పత్రాలు దాఖలు చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికకు 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. మరోవైపు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రానికి సాధారణ, శాంతి భద్రతల, ఎన్నికల వ్యయ పరిశీలకులను నియమించింది. వీరు గురువారం ఆయా నియోజకవర్గ కేంద్రాలకు చేరుకోనున్నారు. సాధారణ పరిశీలకులుగా ఐఏఎస్ అధికారులు, శాంతిభద్రతల పరిశీలకులుగా ఐపీఎస్ అధికారులు, వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్, ఐటీకి చెందిన అధికారులను నియమించారు.

బతికున్నా.. చచ్చినా 'పన్ను'

కాంగ్రెస్ వస్తే మధ్యతరగతి ప్రజల సంపదపై 'పంజా'
'యువరాజు' సలహాదారు చెబుతున్నదదే
వారసత్వ పన్ను'పై మాట్లాడుతున్నారు
మీ పిల్లల కోసం సంపాదించుకున్న దాన్ని సంపద పంపిణీ పేరుతో దోచుకుంటారు
కర్ణాటకలో ముస్లింలకు.. బీసీల రిజర్వేషన్లు
పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఆగ్రహం

వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యపై దుమారం రేగుతుండగా.. మోదీ కూడా ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీపై

రాయ్‌పూర్/భోపాల్, ఏప్రిల్ 24: "కాంగ్రెస్ వస్తే.. బతికున్నా పన్ను.. చచ్చినా పన్ను వసూలు చేస్తుంది. జీవితకాలమంతా కష్టపడి, చెమటోడ్చి తమ పిల్లల కోసం కూడబెట్టుకున్న మధ్యతరగతి ప్రజల ఆస్తులను దోచుకుంటుంది. వారసత్వ పన్నుపై యువరాజుకు(రాహుల్‌గాంధీని ఉద్దేశించి), రాచకుటుంబానికి సలహాదారు(శామ్ పిట్రోడా) మాట్లాడారు. మధ్యతరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని కొంతకాలం క్రితం ఆ సలహాదారే చెప్పారు. ఇప్పుడు వారసత్వ పన్ను గురించి మాట్లాడుతున్నారు" అని ప్రధాని నరేంద్రమోదీమండిపడ్డారు.

బుధవారం ఆయన ఛత్తీసగఢ్‌లోని సుర్గుజా జిల్లా కేంద్రం అంబికాపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. అమెరికాలో వారసత్వ పన్నులాంటిది ఇక్కడ లేదని ఓ

కేసీఆర్.. కాళేశ్వరంలోనే చర్చ పెడదామా?

బీఆర్ఎస్ ఇప్పుడు చచ్చిన పాము లాంటిదని, ఆ పార్టీకి ఎక్కడా డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదని అన్నారు. కేసీఆర్, నరేంద్రమోదీ తోడు దొంగలు అని, ఇద్దరూ తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. కేసీఆర్‌కు చెప్పినట్లే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

బీజేపీకి ఓటు అడిగే హక్కు ఉందా?

మోదీ ఇచ్చిన హామీలేమైనా అమలయ్యాయేమో బీజేపీ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. పార్లమెంటులో తాను అడిగిన ప్రశ్నకు 7,21,680 ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారని, మిగతా ఉద్యోగాలు ఏవి? అని ప్రశ్నించారు. స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.10 లక్షలు జమ చేస్తామని హామీ ఏమైందని నిలదీశారు. నల్లచట్టాలు తీసుకొచ్చి రైతుల ప్రయోజనాలను అంబానీ, అదానీలకు తాకట్టు పెడితే.. 16 నెలలు లక్షలాది మంది రైతులు సైనికుల్లా మోదీపై యుద్ధం ప్రకటించారని తెలిపారు. మోదీతో క్షమాపణలు చెప్పించిన చరిత్ర రైతులకు ఉందన్నారు. ఇలాంటి బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. చేనేత పరిశ్రమపై జీఎసటీ వేసి చేనేత కార్మికులకు అన్యాయం చేశారని, చివరకు అగరుబత్తులపై కూడా జీఎసటీ వేశారని విమర్శించారు. ఇంతకంటే దుర్మార్గుడైన భక్తుడు దేశంలో ఎవరైనా ఉంటారా? అని మండిపడ్డారు. బీజేపికి మత పిచ్చి పట్టుకుందని, ప్రజల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో నెగ్గాలని ఆలోచిస్తోందని ఆరోపించారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలని, దేవుడి పేరుతో రాజకీయం చేయొద్దని హితవు పలికారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీశ్‌రావు.. అందుకు సిద్ధంగా ఉండాలని రేవంత్‌రెడ్డి అన్నారు. రామప్ప శివుడు, వెయ్యి స్తంభాల గుడి, సమ్మక్క సారలమ్మల సాక్షిగా రైతులకు పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతానని ప్రకటించారు.

బిడ్డకు బెయిల్ కోసం బీజేపీకి తాకట్టు..

బీఆర్ఎసకు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బిడ్డకు బెయిల్ కోసం సికింద్రాబాద్ సీటును బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. సికింద్రాబాద్ స్థానానికి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు సందర్భంగా మహంకాళి ఆలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మారావు మంచోడేనని, కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్లేనని అన్నారు. పద్మారావుకు ఓటేస్తే అది చీలిపోయి కిషన్‌రెడ్డికి లాభం జరుగుతుందని, ఆయన పరువు తీయడానికే కేసీఆర్ ఎన్నికల్లో నిలబెట్టారని వ్యాఖ్యానించారు. పద్మారావు నామినేషన్‌కు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 2004లో అంజన్‌కుమార్ యాదవ్ సికింద్రాబాద్‌లో గెలిస్తే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ గెలుస్తారని, కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహిస్తారని అన్నారు. ఆ బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. బీజేపీ నాయకులు గెలిచి కేంద్ర మంత్రులైనా.. హైదరాబాద్‌కు చేసిందేమిటని ప్రశ్నించారు. వరదలు వచ్చి హైదరాబాద్ అతలాకుతలమైతే కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి నగరానికి చిల్లి గవ్వ తేలేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని కిషన్‌రెడ్డికి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు.

ప్రధానమంత్రి ఇలా మాట్లాడొచ్చా?

హిందువుల ఆస్తులను గుంజుకొని ముస్లింలకు పంచుతారంటూ ప్రధాని మోదీ మాట్లాడటంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తండ్రి ఆస్తి కొడుక్కి ఇవ్వాలన్నా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పోయి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కానీ.. ఒకరి ఆస్తిని మరొకరు గుంజుకునే పరిస్థితి ఉంటుందా? అని ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రధాని ఇలా పచ్చి అబద్ధాలు మాట్లాడటం మంచిదేనా? అని రేవంత్ అగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి నమ్మకం, విశ్వాసం వారివని, దేవుడిని బజారులోకి తీసుకొచ్చి, గోడల మీద రాసి.. డబ్బాలో ఓట్లు వేసుకోవడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మతచిచ్చు పెట్టి ఎన్నికల్లో నెగ్గాలని బీజేపీ చూస్తోందని, మత సామరస్యాన్ని తాము కాపాడుకుంటామని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు గద్వాల విజయలక్ష్మి, రోహిన్‌రెడ్డి, కోట నీలిమ తదితరులతో కలిసి దానం నాగేందర్ ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

కాంగ్రెసలో చేరికల కోసం త్రిసభ్య కమిటీ

జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్, కోదండరెడ్డిలతో ఏర్పాటు

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలను మరింతగా ప్రోత్సహించేందుకు త్రిసభ్య కమిటీని గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ భావజాలం.. సిద్ధాంతం పట్ల నమ్మకం, అవగాహన ఉన్న నేతలను పార్టీలో చేర్చుకునేందుకు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డిలతో కమిటీ ఏర్పాటైంది. ఇటీవల ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి హైదరాబాద్‌కు వచ్చినప్పుడు పార్టీలో చేరికలను వేగవంతం చేయాలని సూచించారు. ఆయన సూచన మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ కమిటీని నియమించారు.

కాంగ్రెస్ గూటికి ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ బీఆర్ఎస్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ కాంగ్రెస్ గూటికి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అయితే చైర్మన్ కాంగ్రెసలో చేరడాన్ని నిరసిస్తూ 10 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో మొత్తం 12 మంది కౌన్సిలర్లు ఉండగా ఇందులో బీఆర్ఎస్ నుంచి 10 మంది, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కరు ఉన్నారు.

12 సీట్లిస్తే.. సర్కారు మెడలు వంచుతా

అక్కడ రోడ్‌షో తర్వాత సూర్యాపేట చేరుకుని, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. "తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని, చర్లపల్లి జైల్లో పెడతామని మాట్లాడుతున్నారు. ఇలాంటి జైళ్లు, తోకమట్టలకు కేసీఆర్ భయపడతాడా? అలా భయపడితే 15ఏళ్ల పాటు ఉద్యమం నడిపి తెలంగాణ సాధించే వాళ్లమా?" అని ప్రశ్నించారు. తనను ఉద్దేశించి గుడ్లు పీకుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటా.. చెడ్డీ గుంజుతానని రేవంత్ మాట్లాడుతున్నారని, ఒక ముఖ్యమంత్రి ఇలాంటి భాష మాట్లాడవచ్చా? అని నిలదీశారు. శ్వేతపత్రాలతో బోగస్ మాటలు చెబుతున్న రేవంత్‌రెడ్డి.. ఆరు హామీలకు పంగనామాలు పెట్టారని దుయ్యబట్టారు. 1956 నుంచీ తెలంగాణకు ముఖ్య శత్రువు కాంగ్రెస్సేనని, ఆనాడు ఏపీలో కలిపి 58ఏళ్ల పాటు ప్రజల అరిగోసకు కారణమైందని దుయ్యబట్టారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 420 హామీలిచ్చి, చక్కని తెలంగాణలో ఉరుములా వచ్చిపడిందని ధ్వజమెత్తారు. రైతు బంధు ఇవ్వడం లేదని, రైతు బీమా ఉంటుందో ఉండదో తెలియడం లేదని, నాడు బందోబస్తుగా ఉన్న రైతులు నేడు ఆగమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బంధు ఇస్తే వీళ్ల అబ్బ సొమ్ము ఏం పోతుంది?అని నిలదీశారు. "బీఆర్ఎస్ హయాంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. మొన్న అంబేద్కర్ జయంతి రోజున ప్రస్తుత సీఎం, మంత్రులు కనీసం దండ వేయడానికి కూడా అక్కడికి వెళ్లలేదు. పైగా ఆ ప్రాంగణానికి తాళం వేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు" అని అన్నారు.

కరెంటు ఎందుకు ఇవ్వడం లేదు?

బీఆర్ఎస్ పాలనలో రెప్పపాటు సమయం కూడా కరెంటు పోలేదని, ఈ ప్రభుత్వం వచ్చాక కరెంటు కోతలు ఎందుకు వస్తున్నాయని కేసీఆర్ నిలదీశారు. మిగులు విద్యుత్ ఉన్నా ఎందుకు కరెంటు సరఫరా చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సాగర్ ఆయకట్టుకు ఎలాంటి కొరత లేకుండా నీరిచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ దద్దమ్మలు అధికారంలోకి వచ్చాక సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించి, ఆయకట్టును ఎండబెట్టారని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులకు కేసీఆర్‌ను తిట్టి పబ్బం గడుపుకోవడం తప్ప వేరే పని లేదని విమర్శించారు. తాను వస్తుంటే మార్గమధ్యంలో ఆర్జాలబావి వద్ద రైతులు ఆపి 25రోజులుగా ధాన్యం కొనడం లేదని చెప్పారని, ఈ సమస్యపై పోరాడతామని పేర్కొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పిన భట్టి.. ఇప్పుడు అలా చెప్పలేదని తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. డిసెంబరు 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్.. ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని నిలదీశారు.

కంచర్ల కృష్ణారెడ్డి విజయం తథ్యం

బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి సూర్యాపేటలో 50వేల ఓట్ల మెజార్టీ ఖాయమని కేసీఆర్ అన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఒకప్పుడు బీళ్లుగా ఉన్న భూములకు కాళేశ్వరం ద్వారా నీటిని అందించామని గుర్తు చేశారు. సూర్యాపేట పోరాటాల ఖిల్లా అని, జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిద్రావస్థలో ఉన్నారని ధ్వజమెత్తారు. టెయిల్‌పాండ్ నుంచి ఏపీ అక్రమంగా 5 టీఎంసీల నీటిని తరలించుకుపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలను బాధపెడితే ఊరుకునేది లేదని, ఎంత వరకైనా తెగిస్తానని స్పష్టం చేశారు.

ఒకదానికొకటి ఢీకొన్న ఎనిమిది కార్లు

బస్సు యాత్ర సందర్భంగా మిర్యాలగూడకు వెళ్తున్న కేసీఆర్ కాన్వాయ్‌లోని ఎనిమిది కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. వేములపల్లి మండలం బుగ్గబాయిగూడెం వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. కేసీఆర్ బస్సు వెనుక వెళ్తున్న ఒక కారు ఆకస్మాత్తుగా ఆగడంతో దాని వెనక వేగంగా, తక్కువ దూరంలో వెళ్తున్న కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 కార్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఎవరికీ గాయాలు కాకపోవడంతో బీఆర్ఎస్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. 5 నిమిషాల తర్వాత కాన్వాయ్ ముందుకు సాగింది.

సరైన ముహూర్తం.. పక్కా వాస్తు!

సరైన ముహూర్తం.. పక్కా వాస్తును అనుసరిస్తూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన బస్సు యాత్రను ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 1.35 గంటలకు వాయువ్యం గేటు నుంచి తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్.. తిరిగి 1.38 గంటలకు ఆగ్నేయం గేటు నుంచి బయటకు వచ్చారు. 17 రోజుల పాటు 21 రోడ్డుషోల్లో కేసీఆర్ పాల్గొననున్నారు. గురువారం భువనగిరిలో పర్యటించనున్నారు.

రఘురామరెడ్డికే ఖమ్మం సీటు

హైదరాబాద్ : ఖమ్మం సీటుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన పంతం నెగ్గించుకున్నారు. ఆయన వియ్యంకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామరెడ్డిని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించింది. ఖమ్మం సీటుకు రామసహాయం రఘురామరెడ్డిని, కరీంనగర్ సీటుకు వెలిచాల రాజేందర్‌రావును, హైదరాబాద్ స్థానం నుంచి డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ వలీవుల్లా సమీర్‌ను అభ్యర్థులుగా నిర్ణయించింది. అదేవిధంగా.. ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉప ఎన్నికల అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరును ప్రకటించింది. వాస్తవానికి ఖమ్మం సీటును తన భార్య నందినికి ఇప్పించేందుకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, తన సోదరుడు ప్రసాదరెడ్డి కోసం పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తన కుమారుడు యుగంధర్ కోసం మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రయత్నాలు చేశారు. అయితే మంత్రుల కుటుంబ సభ్యులకు సీటు కేటాయించవద్దన్న వాదన ముందుకు రావడంతో.. తన వియ్యంకుడు రామసహాయం సురేందర్‌రెడ్డి పేరును పొంగులేటి తెరపైకి తెచ్చారు. బీసీ నేత వి.హన్మంతరావు కూడా ఈ సీటు కోసం ప్రయత్నించారు. అయితే జిల్లాలో కమ్మసామాజిక వర్గం బలంగా ఉన్న నేపథ్యంలో.. స్థానికంగా ఆ సామాజిక వర్గం నేత రాయల నాగేశ్వర్‌రావుకు టికెట్ ఇవ్వాలని భట్టివిక్రమార్క ప్రతిపాదించారు. ఈ సీటు వ్యవహారం శిరోభారంగా మారడంతో.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ బాధ్యతను అధిష్ఠానానికే అప్పగించారు. భట్టి విక్రమార్కతోపాటుగా రాష్ట్ర ముఖ్య నాయకులు, ఎంపీ రేణుకాచౌదరి, మంత్రి తుమ్మలనాగేశ్వర్‌రావు, జిల్లా ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకున్న అధిష్ఠానం.. చివరికి రామసహాయం రఘురామరెడ్డి పేరును ఖరారు చేసింది. నిజానికి రఘురామరెడ్డి తండ్రి సురేందర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎంపీగా, ఎమ్మెల్యేగా పనిచేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెసలో చేరడం వెనకా.. సురేందర్‌రెడ్డి మంత్రాంగం ఉంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటి, సురేందర్‌రెడ్డి కారణంగా ఖమ్మంలో పలు శాసనసభ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగలిగింది. ఈ సమీకరణలతో రఘురామరెడ్డి వైపు అధిష్ఠానం మొగ్గుచూపినట్లు స్పష్టమవుతోంది. కాగా.. ఖమ్మం సీటును రెడ్డి సామాజికవర్గానికి కేటాయిస్తే.. కరీంనగర్‌ను వెలమలకు ఇవ్వాలని అధిష్ఠానం ముందే నిర్ణయించింది. ఈ మేరకు కరీంనగర్ స్థానానికి వెలిచాల రాజేశ్వర్‌రావు పేరును ఖరారు చేసింది. అయితే.. పేర్ల ప్రకటన జరగక ముందే.. రఘురామరెడ్డి, వెలిచాల రాజేశ్వర్‌రావు పార్టీ తరఫున నామినేషన్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే..!

కాంగ్రెస్‌కు ఓటేయకుంటే.. అంత్యక్రియలకు రండి!

స్వస్థలం కలబురగిలో ఖర్గే భావోద్వేగ ప్రసంగం

కలబురగి, తిరువనంతపురం, ఏప్రిల్ 24:ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేయకుంటే.. కనీసం తన అంత్యక్రియలకు హాజరుకావాలని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఓటర్లను కోరారు. కర్ణాటకలోని తన స్వస్థలం కలబురగిలో బుధవారం ఎన్నికల బహిరంగసభలో ఆయన భావోద్వేగ ప్రసంగం చేశారు.ఈ నియోజకవర్గంలోని ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయకుంటే, తనకు ఇక ఇక్కడ స్థానం లేదని భావిస్తానని చెప్పారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు బీజేపీ, ఆర్ఎసఎస్ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడతానని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన అల్లుడు దొడ్డమాని రాధాకృష్ణ ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 'ప్రస్తుతం దేశంలో ఏం జరుగుతోందంటే.. ఇద్దరు అమ్మకందార్లు, ఇద్దరు కొనుగోలుదార్లు ఉన్నారు. అమ్మకందార్లు మోదీ, అమిత్‌షా, కొనుగోలుదార్లు అంబానీ, అదానీ.

మాజీ ప్రధాని నెహ్రూ స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీలకు మోదీ, అమిత్‌షా అమ్మేస్తున్నారు' అని ఖర్గే మండిపడ్డారు. అలాగే, కేరళ రాజధాని తిరువనంతపురంలో ఖర్గే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనూహ్యంగా ఓటర్ల మద్దతు లభిస్తుండటంతో మోదీ నిరాశ చెందుతున్నారని, అందుకే ఓటర్లలో మతపరమైన చీలిక తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. ప్రతిదానికీ మతంతో లింకుపెట్టి దేశాన్ని నాశనం చేసేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని, చిల్లర రాజకీయ నేతలా వ్యవహరిస్తున్నారన్నారు.

బతికున్నా.. చచ్చినా 'పన్ను'

విరుచుకుపడ్డారు. వ్యక్తులు బతికున్నప్పుడే కాకుండా.. చనిపోయాక కూడా వారి సొమ్మును దోచుకోవడం కాంగ్రెస్ సూత్రంలా కనిపిస్తోందని ధ్వజమెత్తారు.

'కాంగ్రెస్ పార్టీ.. తమ పూర్వీకుల ఆస్తి అని వారు(గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి) భావిస్తుంటారు. దాన్ని వారి పిల్లలకు అందించారు. కానీ సగటు భారతీయులు మాత్రం తమ ఆస్తులను పిల్లలకు ఇవ్వడానికి మాత్రం వారు ఇష్టపడడం లేదు. పంజా(కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తును ఉద్దేశించి) మీ ఆస్తుల్ని దోచుకుని, ప్రత్యేక కేటగిరీ(ముస్లింలను ఉద్దేశించి)కి సమానంగా పంచుతుందట" అని దుయ్యబట్టారు. మన పూర్వీకులు వారసుల పెళ్లిళ్ల కోసం బంగారు ఆభరణాలను కూడబెట్టారని, కాంగ్రెస్ దాన్ని కూడా దోచుకుంటుందని, దీనికి మీరు అంగీకరిస్తారా? అని రోడ్‌షోలో మోదీ ప్రశ్నించారు.

'కాంగ్రెస్ కళ్లు మీ రిజర్వేషన్లపైనే కాదు..! మీ ఇళ్లపైన.. మీ సంపద పైన.. మీ ఇంట్లోని ప్రతి కప్‌బోర్డ్‌పైనా ఉన్నాయి. కానీ, నేను వారి చర్యలను అడ్డుకుంటాను" అని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు ఓబీసీలకు అన్యాయం చేస్తోందని మోదీ ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసం బీసీల కోటాను తగ్గిస్తున్నారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని హార్దాలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ.. బీజేపీ మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే.. ఇండియా కూటమి నుంచి ఏడాదికో ప్రధాని వస్తారని ఎద్దేవా చేశారు.

ఇంటర్ ఫలితాల్లో

బాలికలదే హవా

మెదక్ (57. 49%) ఉత్తీర్ణతతో చివరి మూడుస్థానాల్లో నిలిచాయి. సెకండియర్‌లో 82.95% ఉత్తీర్ణతతో ములుగు ప్రథమ స్థానం, 79.31%తో మేడ్చ ల్ ద్వితీ య స్థానం, 77.63%తో రంగారెడ్డి తృతీయ స్థానం దకాయి. సూర్యాపేట (39.9), యాదాద్రి(41.7), సిద్దిపేట(42.4%) ఉత్తీర్ణతతో చివరి మూడుస్థానాల్లో నిలిచాయి.

'ఏ' గ్రేడ్‌లోనే అత్యధికులు పాస్

ఇంటర్‌లోఅత్యధికులు 'ఏ' గ్రేడ్‌లోనే పాసయ్యారు. ఫస్టియర్‌లో 2,87లక్షల మంది పాస్ కాగా, వీరిలో 1.86 లక్షలమంది 75శాతానికి పైగా మార్కులతో 'ఏ' గ్రేడ్‌లో ఉత్తీర్ణులయ్యారు. 68,985 మంది 'బీ' గ్రేడ్‌లో, 23,968 మంది 'సీ' గ్రేడ్‌లో, 8,283 మంది 'డీ' గ్రేడ్‌లో ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో 1.94 లక్షలమంది 'ఏ' గ్రేడ్, 78 వేలమంది 'బీ' గ్రేడ్, 25 వేలమంది 'సీ' గ్రేడ్, 8 వేలమంది 'డీ' గ్రేడ్‌లో పాసయ్యారు.

మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి నిర్వహిస్తారు. ఉదయం ఫస్టియర్, మధ్యాహ్నం సెకండియర్ పరీక్షలు జరుగనున్నాయి. ఈనెల 25నుంచి మే 2వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కొరకు అభ్యర్థులు బుధవారం నుంచి మే 2వరకు ఫీజు చెల్లించవచ్చు. రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ.100, రీవెరిఫికేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.600 ఫీజు చెల్లించాలి. ఫలితాలకు సంబంధించిన ఫిర్యాదులంటే 040 -24655027 నంబర్‌ను సంప్రదించవచ్చు.

నామినేషన్లకు నేడే ఆఖరు

వీరు ఎన్నికలు పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండి, రాజకీయ పార్టీల ఫిర్యాదులను సైతం స్వీకరిస్తారు.

పోలింగ్ కేంద్రాలకు మే 12న సెలవు

రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉన్న విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు మే 12న, జూన్ 4న సెలవుదినాలుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ ఏర్పాట్ల కోసం ఆయా విద్యాసంస్థలు, ప్రైవేటు సంస్థలకు ముందురోజు కూడా సెలవు ఇవ్వాలనే ఉద్దేశంతో మే 12న సెలవు ప్రకటిస్తున్నట్టు పేర్కొన్నది.

ఫార్మా ఎగుమతులు.. రూ.2.32 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2023-24) భారత్ నుంచి 2,790 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.32 లక్షల కోట్లు) విలువైన ఔషధాలు, ఫార్మా ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోలిస్తే ఇది 9.67 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం మన మొత్తం ఎగుమతులు 3 శాతం పడిపోయినా ఫార్మా ఎగుమతులు 9.67 శాతం పెరగడం విశేషం. ఈ ఏడాది మార్చిలో అయితే ఫార్మా ఎగుమతులు 12.73 శాతం పెరిగి 280 కోట్ల డాలర్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం మన ఫార్మా ఎగుమతుల్లో ఎక్కువ భాగం అమెరికా, బ్రిటన్, నెదర్లాండ్, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాలకు ఎగుమతయ్యాయి. మన మొత్తం ఫార్మా ఎగుమతుల్లో 31 శాతం అమెరికానే దిగుమతి చేసుకుంది. భారత ఫార్మా కంపెనీలు 60 రకాల అనారోగ్య సమస్యల చికిత్సకు అవసరమైన 60,000 రకాల జెనరిక్ ఔషధాలు ఉత్పత్తి చేస్తూ విదేశీ మార్కెట్లలోనూ తమ సత్తా చాటుతున్నాయి.

మిస్ ఫైరింగ్ తో సీఆర్పీఎఫ్ అధికారి మృతి

చర్ల, ఏప్రిల్ 24 : మిస్ ఫైరింగ్ జరగడంతో బుల్లెట్ ఛాతిలోకి దూసుకుపోయి సీఆర్పీఎఫ్ అధికారి మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మారుమూల అటవీ ప్రాంతమైన పూసుగుప్ప గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంపులో సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ గా పనిచేస్తున్న శేషగిరిరావు తమ సిబ్బందితో కలిసి పోలీస్ క్యాంపు నుండి విధి నిర్వహణలో భాగంగా పోలీస్ క్యాంపునకు కిలోమీటర్ దూరంలో గల పాత పూసుగుప్ప గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో గల బ్రిడ్జి వద్ద తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో తిరిగి పైకి లేచి తన తుపాకిని సరి చేసుకుంటుండగా మిస్ ఫైర్ అయ్యి బుల్లెట్ ఛాతిలోకి దూసుకు వెళ్లినట్లు తెలిసింది.

సీఆర్పీఎఫ్ సిబ్బంది వెంటనే ఆయనను భద్రాచలం తరలిస్తుండగా మృతిచెందినట్లు తెలిసింది. అనంతపురం జిల్లాకు చెందిన శేషగిరిరావు సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ గా సంవత్సరం కాలంగా మండలంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

నేటి నుంచి ఫోల్ స్లీప్పులు పంపిణీ.

బిఎల్ఓలో సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వేణు,సెక్టార్ అధికారి కరుణ శ్రీ..

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం నుండి ఇంటింటా ఓటర్ స్లీప్పులు పంపిణీ చేయాలని వైరా మున్సిపల్ కమిషనర్ వేణు సెక్టార్ అధికారి కర్ణు శ్రీ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బిఎల్ఓ లతో జరిగిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఓల్ స్లిప్పులు పంపిణీ చేసేటప్పుడు బిఎల్ఓ లు నేరుగా ఓటర్ ను గాని ఓటర్ కుటుంబ సభ్యులకి పోల్ స్లీప్పులు అందించాలి ఎలాంటి రాజకీయ సంబంధాలు లేకుండా జరగాలని వారు తెలిపారు. రాజకీయ ప్రమేయం పోల్ స్లీప్పులు కనిపించినట్టు జరిగితే వారిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఎల్వోలు పాల్గొన్నారు

మాజీ ఎంపీపీ నారపోగుకు దయాకర్‌రెడ్డి నివాళులు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)
ఖమ్మం : చింతకాని మండల మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు దశదిన కర్మకు బుధవారం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా కూసుమంచి, ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్, ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు.

బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్24/ అక్ష రంన్యూస్:
ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజా ల సురేందర్ ముఖ్య అనుచరుడు నమ్మిన బంటు అయిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మ న్ కుడుముల సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీ ని వీడి బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆ ధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఆ యనకు మంత్రి దామోదర రాజనర్సింహ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనమోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. ఎల్లారెడ్డి నియో జక వర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేపడుతున్న అభివృద్ధి పనులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ అభ్య ర్థి సురేష్ షట్కార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు

చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన అజయ్

నల్గొండ/అడవిదేవులపల్లి/ ఏప్రిల్ 24/ అక్షరం టౌన్ న్యూస్:
అడవిదేవులపల్లి మండలం కొత్త నందికొండ గ్రామానికి చెందిన మారబోయిన అజయ్ తండ్రి కొండలు ఈరోజు విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో 470కు గాను 468 మార్కులు స్టేట్ ర్యాంకు సాధించి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించాడు. అటు ఈ బాలుడు మొదటి తరగతి నుండి, ఐదో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. 6 నుండి 10వ తరగతి వరకు గురుకుల పాఠశాలలో చదువుకున్నాడు. ఇంటర్మీడియట్ ప్రగతి కాలేజ్ నల్లగొండలో చదివాడు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రోత్సాహం,మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ టాప్ ర్యాంకు సాధించానని స్టేట్ ర్యాంకర్ అజయ్ తెలిపారు

సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరిన ఎంపిటిసిలు

శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)
శంకరపట్నం మండలం లింగాపూర్ మెట్పల్లి ఎంపిటిసిలు అంతం లత-రాజిరెడ్డి,కొయ్యడ శోభారాణి, అంతం రాజిరెడ్డి లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర నాయకుడు కొమురయ్య,సొల్లు అజయ్ వర్మ,కొయ్యడ కుమార్ యాదవ్,మండల నాయకులు దాసరపు నరేందర్,బిజిలి సారయ్య లు పాల్గొన్నారు.

నామ ను గెలిపించి కాంగ్రెస్ అంతు చూడాలి .. హరీష్ రావు

గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి..
రుణ మాఫీ పై రేవంత్ మాట నిలబెట్టుకోవాలి..
క్షేత్ర స్థాయి లోనే అంతా పని చేయాలి..నామ నాగేశ్వరరావు
ఖమ్మం లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)
నామ గెలిస్తేనే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఆమలవుతాయి.. గడప గడపకు వెళ్ళండి... ప్రతి తలుపు తట్టి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి , నామ నాగేశ్వరరావు విజయానికి నడుం బిగించాలని బీఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక ముఖ్యుడు, మాజీ మంత్రి ,పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీశ్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మం సీక్వెల్ క్లబ్ లో బుధవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నామను మంచి మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని హరీష్ రావు అన్నారు.ప్రజా పాలనను గాలికి వదిలి , ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. నామకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తే ఆ పార్టీకి కనువిప్పు కలుగుతుందన్నారు. ఆగస్టు 15 లోపు రుణ మాఫీ చేయకపోతే సీఎం రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటపై ఈ నెల 26న అమరవీరుల స్తూపం వద్ద ప్రమాణానికి తాను సిద్ధమని, రేవంత్ కూడా అందుకు సిద్ధమా అని సవాల్ చేశారు. కాంగ్రెస్ పరిస్థితి పనికి ముందు ఓడ మల్లప్ప పని అయిన తర్వాత బోడ మల్లప్ప అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ వి తుపాకీ రాముడి మాటలన్న సంగతిని ప్రజలు గ్రహించారని అన్నారు. అందుకే గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని అన్నారు. ఎవరెన్ని చేసినా నామ నాగేశ్వరరావు గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ
ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. నేనే నామ అనుకుని పని చేయాలన్నారు. తెలంగాణా వాణి పార్లమెంట్ లో వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకే సాధ్యమన్నారు.అందుకే తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని అన్నారు.
ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన జరిగిన ఈ సుమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, .మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్,మేయర్ నీరజ, బచ్చు విజయకుమార్, దుర్గ, బొమ్మెర రామ్మూర్తి, ఆర్జేసీ కృష్ణ, కర్నాటి కృష్ణ, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-
మండల కేంద్రంలోని సాత్విక్ కూలర్ మాన్యుఫాక్చరింగ్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.బాధితుడు పుప్పాల రమాదేవి భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో షాప్ లో బయట ఉంచిన కూలర్లు, గ్రైండర్లు, కూలర్ల విడి సామాన్లకు మంటలు అంటుకుని పూర్తిగా కాలి పోయాయి.అగ్ని ప్రమాదం వల్ల సుమారు 12 కూలర్లు,సామగ్రి అంతా కలిసి రెండున్నర లక్షల వరకు ఆస్తి నష్టం చేకూరిందని బాధితులు వాపోయాడు.షాపులో ఒకసారిగా మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న వాటర్ ప్లాంట్ నిర్వహకుడు మోటార్ పంపుతో మంటలను ఆర్పేయడంతో పెద్ద ఆస్తి నష్టం తప్పిపోయింది.ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం,గాయాలు జరగలేదు.

సమాజ సేవలో అత్యున్నత స్థాయికి ఎదగాలి

మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 24 :సమాజ సేవలో అత్యున్నత స్థాయికి ఎదిగి, మంచి పేరు తీసుకురావాలని సివిల్ లో ఐఏఎస్ సాధించిన రఘునాథపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ ను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్ లో ఐఏఎస్ సాధించిన కొయ్యడ ప్రణయ్ కుమార్ ను ఎమ్మెల్యే సత్యనారాయణ పూలమాల వేసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన ప్రణయ్ కష్టాలను అధిగమించి కలెక్టర్ స్థాయికి రావడం అభినందించదగ్గ విషయమని అన్నారు.నేటి యువతకు ప్రణయ్ స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్ర మంలో ఐ ఆర్ టీ ఎస్ ఆఫీసర్ భారత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

జిల్లా కలెక్టర్ కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేసిన మునిసిపల్ కౌన్సిలర్లు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 24/అక్ష రం న్యూస్:
ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం బీ ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి లోకి చేరిన రోజే ఎల్లారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్త్యాల సుజాత 9 మంది కౌన్సిల ర్లతో కలిసి కామారెడ్డి జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ను కలిసి కలెక్టర్ కార్యాలయం లో అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని అందజేశా రు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ శ్రీ కాంత్ జంగంనీలకంఠం, భూమ్ గారి రా ము ఎరుకల సాయిలు అల్లం శ్రీను నును గొండ భూదేవి గాదె విజయలక్ష్మి సంఘాని బాలమణి జీనత్ సుల్తానా ఉన్నారు.

శంకరపట్నం టిఎస్ఎంఎస్-2024 ఫలితాల్లో

బాలికలదే హవా!

శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 అకాడమిక్ ఇంటర్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. శంకరపట్నం టీఎస్ఎంఎస్ కళాశాలలో మొదటి సంవత్సరం 108 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 38 మంది ఉత్తీర్ణత సాధించి,70 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.మొదటి సంవత్సరం ఎంపీసీలో నాబా మహమ్మద్ 464,రొంటల రమ్యశ్రీ 443,అన్నోజ్ చందన 433,బుద్దాల అనుష 422,రెహనా 414,బైపీసీలో రణవేణి శృతి శరణ్య 430,కొరివి లక్ష్మీ ప్రసన్న 422,మూల రుత్విక 381,సీఈసీ లో జినుక అభినయ 469,తిప్పబత్తిని శిరీష 398,పిల్లి జ్యోతి 386 లతో మొదటి సంవత్సరంలో కళాశాల టాపర్ గా నిలిచారు.ద్వితీయ సంవత్సరంలో 112 మంది విద్యార్థులకు 67 మంది ఉత్తీర్ణత సాధించగా 46 మంది ఫెయిలయ్యారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వేముల కావ్య 936,పొన్నం సింధు 935,అన్నే శిరీష 925,కల్లేపల్లి నందిని 923,బైపీసీలో మల్యాల అక్షయ 935,చింతల అర్పిత 928, గుల్ల ప్రవళిక 898,సీఈసీ లో చల్లూరి పల్లవి 937,మేడ్చల్మల అభినయ 899,రాయపురం శివబిందు 817 మార్కులతో ద్వితీయ సంవత్సరంలో టాపర్ గా నిలిచారు.2023-24 సంవత్సరం కళాశాల మొదటి ర్యాంక్ చల్లూరి పల్లవి,ద్వితీయ ర్యాంక్ వేముల కావ్య,తృతీయ ర్యాంకర్లుగా పున్నం సింధు,మల్యాల అక్షయ లకు మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు,మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి

.ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)

జననం, విద్యాభ్యాసం : రామసహాయం రఘురాం రెడ్డి 1961, డిసెంబర్ 19న రామసహాయం సురేందర్ రెడ్డి, జయమాల దంపతులకు హైదరాబాద్ లో జన్మించారు. కాగా వీరి స్వగ్రామం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగొమ్మ. ఆయన హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో బీకామ్ విద్యను, అనంతరం పీజీ డిప్లొమా విద్యను అభ్యసించారు. ప్రస్తుతం వ్యాపార రీత్యా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఈయన తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి ఖమ్మంలోనే పుట్టి పెరిగారు.

వ్యక్తిగత జీవితం : రఘురాం రెడ్డికి ఇద్దరు కుమారులు. కాగా వారిలో పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రితను, చిన్న కుమారుడు అర్జున్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తె సప్ని రెడ్డిని వివాహం చేసుకున్నారు.

రాజకీయ ప్రస్థానం : రామసహాయం రఘురాం రెడ్డి తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, వరంగల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎంపీగా పనిచేసిన అనుభవం ఉంది. తండ్రి సురేందర్ రెడ్డి స్ఫూర్తితో ఒక వైపు వ్యాపారాలు చేస్తూనే.. 1985 నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. దివంగత ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావులతో వీరి కుటుంబానికి సాన్నిహిత్యం ఉండేది. సురేందర్ రెడ్డి కూసుమంచి మండలంలోని జీళ్ళచెర్వు, చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామాలకు, ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి పోలీస్ పటేల్ గా పనిచేశారు.లి

కాంగ్రెస్ పార్టీలో నిర్వర్తించిన బాధ్యతలు: 1985లో జరిగిన ఎన్నికల్లో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జ్ గా, 1989, 1991లో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలకు, వరంగల్ లోక్ సభకు ఇన్ చార్జ్ గా పనిచేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 2012లో రాజ్యసభకు, 2014లో ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేయగా చివరి నిమిషంలో అవి వేరే వారిని

వరించాయి. 2014లో పాలకుర్తి, 2018లో పాలేరు నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించినప్పటికీ దక్కలేదు.

ఇతర పదవులు : రఘురాం రెడ్డి 2011-2013లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ) ప్యాటరన్ గా బాధ్యతలు

నిర్వర్తించారు. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ వైస్ చైర్మన్ గా , హైదరాబాద్ రేస్ క్లబ్ లో బోర్డు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

సేవా కార్యక్రమాలు : రఘురాం రెడ్డితో పాటు వారి తాతముత్తాతలు సేవాదృక్పథ కుటుంబానికి చెందిన వారు. మరిపెడ- బంగ్లా లో ప్రస్తుత ప్రభుత్వ కార్యాలయాలుగా కొనసాగుతున్న మార్కెట్ యార్డు, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీసీ బస్టాండ్, పీహెచ్ సీ లు , ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలు, టిటిడి కల్యాణ మండపాలకు దశాబ్దాల కాలం కిందటే ఉచితంగా స్థలాలను కేటాయించారు. వరంగల్ లో రెడ్డి ఉమెన్స్ హాస్టల్ ను నిర్మించారు. అనేక ప్రాంతాల్లో రామాలయాలను, శివాలయాలను, వేంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించారు. వారి స్వగ్రామమైన కూసుమంచి మండలం చేగొమ్మలో వారి ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం ఉచితంగా ఇచ్చారు. పీహెచ్ సీ , చేగొమ్మ హరిజన కాలనీకి కూడా స్థలాలను ఉచితంగా అందజేసింది రఘురాం రెడ్డి కుటుంబీకులే కావడం విశేషం.

శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

ఇంటర్ ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ : యు హరీష్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం ,రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు హరీష్ శుభాకాంక్షలు తెలిపారు. వెనుకబడిన విద్యార్థులు నిరాశ చెందొద్దని,వారు ఓడిపోయినట్టు కాదని జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని విజయాలు సాధించిన శాత్రవేత్త అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని, మొదట తను ఫెయిల్ అవ్వాలని కోరిక ఉండేదని, ఆ పరీక్షలో పలుమార్లు ఫెయిల్ అయినప్పటికీ ఆయన లక్ష్యం మరేదో ఉందని పట్టు వదలకుండా మన దేశానికే శాస్త్రవేత్త అయి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని మీ ప్రయత్నాన్ని ఆపకుండా మళ్ళీ ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీవాణి కళాశాల విద్యార్థులు.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఎప్రిల్ 24, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో శ్రీవాణి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి తో పాటూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ఒక ప్రకటన లో తెలిపారు. ఇంటర్ ఎం.పి.సి.మొదటి సంవత్సరం ఫలితాల్లో రేగడి మద్ధికుంట కు చెందిన సి. హెచ్. శివకుమార్. రాముని పల్లి కు చెందిన విద్యార్థినీ నేహా వర్మ, రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించారు.అలాగే బి. పి.సి.లో నాజ్నీన్, నిడా ఖానం. అత్యుత్తమ ర్యాంకు సాధించారు.సి.ఈ.సి. విభాగం నుంచి సమరీన్, వర్ల లక్ష్మీ ప్రసన్న, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. వీరితో పి అవినాష్, సబిహా, ఖిజర్, తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ డాక్టర్ రేకులపల్లి విజయ, సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, డైరెక్టర్ రేకులపల్లి సుష్మ , ప్రిన్సిపల్స్ , అధ్యాపక బృందం సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

కేజీబీవీ 2023-24 కళాశాల టాపర్ గా టి.అక్షయ

శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేజీబీవీ 2023-24 ఇంటర్ పరీక్ష ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ మాధవి ఒక ప్రకటనలో విడుదల చేశారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.. 2023-24 అకాడమీ క్లియర్ లో మొదటి సంవత్సరం ఫలితాల్లో 54.28% ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 93.10%తో పదిమంది పైగా 900 మార్కులు వచ్చినట్లు తెలిపారు.మొదటి సంవత్సరం ఎంపీసీలో కే.హాసిని 450,కే. తన్మయ శ్రీ 411 లు మొదటి, రెండవ ర్యాంకు పొందగా,బైపీసీలో ఏ.అక్షయ 406,ఆర్.వర్షిని 400 మొదటి,రెండవ ర్యాంకు పొందారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జి.సదాశివని 933,బి.అక్షయ 914 లు మొదటి,రెండవ ర్యాంకు పొందగా,బైపీసీలో టీ.అక్షయ 963,కే.స్రవంతి 961,బి.సుష్మా 957 ప్రథమ ద్వితీయ,తృతీయ ర్యాంకులు పొందారు.కేజీబీవీ 2023 -24 కళాశాల మొదటి ర్యాంకర్ గా టి.అక్షయ,ద్వితీయ ర్యాంకర్ గా కే. స్రవంతి,తృతీయ ర్యాంకర్ గా బి.సుష్మ లను కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,మండల ప్రజలు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నంబూరి మధుకి నివాళులర్పించిన..వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)

వైరా దాల్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నంబూరి మధు ఇటీవల కాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన తో పాటు మాజీ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కట్ల రంగారావు, వైరా పట్టణ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, నాయకులు పోల శీను, పల్లపు కొండలు, పమ్మి అశోక్, తదితరులు నివాళులు అర్పించారు

పొన్నం గారు...! విమర్శించే ముందు ఆలోచించండి...

- దమ్ముంటే బండి పై పోటీ చేయాలని సవాల్
- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ను విమర్శించే ముందు ఆలోచించాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి సూచించారు.హుస్నాబాద్ లో జరిగిన సమావేశంలో బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లి పై మాట్లాడిన మాటలకు వక్రభాష్యం చేసినప్పటికి మీడియా ద్వారా క్షమాపణ చెప్పినా కూడా పదే, పదే తల్లి గురించి మాట్లాడుతూ గౌరవాన్ని తగ్గించుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఇదే విషయాన్ని రాజకీయ అంశం గా వాడుకోవాలనే ఆలోచనను పక్కకు పెట్టాలని హితవు పలికారు.బండి సంజయ్ ను అధ్యక్ష పదవినుండి తొలగించడం జాతీయ పార్టీ విధి విధానాలకు సంబందించిన అంశం అయితే కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా అడిగే హక్కు పొన్నం కు లేదుకదా..తన స్థాయిని దిగజార్చుకోవడమేనని అన్నారు.అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించారని అడిగే ముందు కరీంనగర్ నుండి కాకుండా హుస్నాబాద్ నుండి ఎందుకు పోటీ చేశారని అడిగితే సమాధానం కూడా చెప్పలేని పరిస్థితి మీది కాదా అని ప్రశ్నించారు.దమ్ముంటే బండి సంజయ్ పై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. అందుకే మరోసారి తల్లి పేరు మీద గానీ, అధ్యక్ష పదవి తొలగింపు విషయం పై మాట్లాడేముందు దయచేసి ఆలోచించాలని బుధవారం నాటి పత్రికా ప్రకటన లో కోరారు.

28న టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా కార్యవర్గ సమావేశం..

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే -ఐ జే యు) ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 28న ఖమ్మం నగరంలో జరుగుతుందని ఆ సంఘం జిల్లాఅధ్యక్ష ,కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ ,ఉపాధ్యక్షులు కే రాంనారాయణ హాజరవుతారని వారు చెప్పారు.ఈ సమావేశంలో జూన్ నెలలో ఖమ్మం నగరంలో జరిగే యూనియన్ రాష్ట్ర మహాసభల గురించి చర్చించడం జరుగుతుందని కావున జిల్లా కార్యవర్గ సభ్యులందరూ విధిగా హాజరు కావలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్.

చెత్తను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఎప్రిల్ 24, అక్షరం న్యూస్.

పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహించకుండా నిత్యం చెత్తను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ సూచించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు శాస్త్రి నగర్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ కాలనీవాసులు తమ కాలనీలకు వచ్చే చెత్త వాహనాలకు చెత్తను అందించాలని, రోడ్లపై మురుగు కాలువల్లో పడవేయకుండా కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఎలాంటి రుగ్మతలు దరి చేరవని కాలనీలు చెత్త రహిత కాలనీలుగా మారి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని వివరించారు.మున్సిపల్ సిబ్బంది నిత్యం కాలనీలలో రోడ్లపై చెత్త లేకుండా శుభ్రపరచాలని నిర్లక్ష్యం వయిస్తే సహించేది లేదని అన్నారు. కమిషనర్ వెంట వార్డ్ ఆఫీసర్ నాగరాజు సానిటరీ సూపర్వైజర్ రాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

మాజీ జడ్పిటిసి షేక్ గయాజుద్దీన్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 24/అక్ష రంన్యూస్:

కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృ ద్ధి పథంలో ప్రయాణిస్తుందని ఎల్లారెడ్డి మా జీ జెడ్పిటిసి మైనారిటీ నాయకుడు షేక్ గ యాజుద్దీన్ అన్నారు బుధవారం ఆయన జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ కు మద్దతుగా ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 3వ వార్డులో ము మ్మర ప్రచారాన్ని నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన వార్డ్ లోని ఇంటింటికి తిరు గుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు కాం గ్రెస్ పార్టీ ఎంపీఅభ్యర్థి సురేష్ శెట్కార్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ని యోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహర్ ఖాద్రి మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫిక్ తుకా రం జమీల్ తదితరులు పాల్గొన్నారు

రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన వరంగల్ సిపి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 24:

రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ని వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు, అనంతరం సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ఎన్నికలు అయ్యే వరకు ప్రత్యేక నిఘా పెట్టాలని న్నారు. ఈకార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ శుభం నాగరాల స్టేషన్ ఘనపూర్ ఏ సి పి భీమ్ శర్మ, స్థానిక ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో భద్రాద్రి జిల్లాకు తొమ్మిదవ స్థానం

ఇంటర్ ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ కలగాలని ఆకాంక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో భద్రాద్రి జిల్లా రాష్ట్ర స్థాయిలో 9వ స్థానం సాధించుట పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఫలితాలు ప్రకటించిన సందర్భంగా ఇంటర్మీడియట్ అధికారి సులోచనా రాణిని ఫలితాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4,015 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా 2,491 మంది, 5,276 మంది బాలికలు హాజరు కాగా 4,065 మంది మొత్తం 9,291 మంది పరీక్షలు రాయగా, 6,556 మంది ఉత్తీర్ణతతో 70.56 శాతంతో రాష్ట్ర స్థాయిలో 9వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మొదటి సంవత్సరంలో 4,563 మంది బాలురు హాజరు కాగా 2,016 మంది, 5,643 మంది బాలికలకు 3580 మంది మొత్తం 10,206 హాజరుకాగా 5596 ఉత్తీర్ణత తో 54.84 శాతం సాధించినట్లు చెప్పారు. మొదటి సంవత్సరం వృత్తి విద్యా కోర్సులో 1163 మంది బాలురు హాజరు కాగా 434 మంది, 1272 మంది హాజరు కాగా 780 మంది మొత్తం 2435 మంది విద్యార్థులు హాజరు కాగా 1214 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సు 2వ సంవత్సరంలో 846 మంది బాలురకు 542 మంది, 1095 మంది బాలికలకు 889 మంది మొత్తం 1941 మంది విద్యార్థులు హాజరు కాగా 1431 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను, అధ్యాపకులను, సిబ్బందిని ఆమె అభినందించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ కలగాలని ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న సంవత్సరంలో మన జిల్లా ప్రథమ స్థానం సాధించే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు.

నేడు కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థిగా ఆర్ఆర్ఆర్ నామినేషన్ దాఖలు..

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం:కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి గురువారం ఖమ్మం కలెక్టరేట్ లోని ఏఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరుల సమక్షంలో నామినేషన్ వేయనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ సందర్భంగా ఉదయం 10 గంటలకు నగరంలోని కాల్వొడ్డు నుంచి ర్యాలీ బయలుదేరి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ నాలుగు నెలల పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలయింది

కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్.

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్24(అక్షరం న్యూస్):
కాంగ్రెస్ నాలుగు నెలల పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలయిందనీ,ప్రజలు తెల్వక కయ్యలో పడ్డారనీ,పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందనీ కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సైదాపూర్ రోడ్ షోలో ఆయన పాల్గొని ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికే సీఎం కొత్త నాటకాలు ఆడుతున్నారని,బీజేపీ,కాంగ్రెస్ ఒక్కటై కరీంనగర్ లో అభ్యర్థిని ప్రకటించలేదనీ,కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని,నదుల అనుసంధానం చేస్తే తెలంగాణ ఎడారిగా మారుతుందనీ,బండి సంజయ్ వేములవాడ,కొండగట్టు దేవస్థానాలకు ఐదు కొత్తలు తేలేదనీ,బండి సంజయ్ మతరాజకీయాలతో రాజకీయ పబ్బం గడుపుపున్నారనీఐదేళ్లలో బండి చేసిందేమీ లేదనీ,నవోదయ పాఠశాలలు తేవడంలో బండి సంజయ్ విఫలం అయ్యారని,తను కరీంనగర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం తెచ్చిన అని,కొండగట్టు ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 332 ఎకరాల ఫారెస్ట్ భూములను అప్పగించినానని,అధికారంలోకి ఎలాగైనా రాము నోటికి ఏది వస్తే అది చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని,ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నాలుగు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదులపై ఏర్పాటైందని ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదని,డిసెంబర్9న రైతు రుణమాఫీ చేస్తామని,ఇప్పుడు ఆగస్టు15వరకు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.
రైతు భరోసా పదిహేను వేలు, రైతు కూలీలకు పన్నెండు వేలు, మహిళలకు ఇరువై ఐదు వందలపెన్షన్ పెంపు,ఉచిత సిలిండర్,హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని పేర్కొన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి తమిళనాడు కు నీళ్లను తరలించే కుట్రలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి గోదావరి బేసిన్ లో తెలంగాణ నీళ్ల వాటా ఎంతనో తేల్చాకనే మాట్లాడాలని అన్నారు.నదుల అనుసంధానంపై రాష్ట్ర ప్రభుత్వం నోరుమెదపడం లేదన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరి ఎండకు ఎండి వానకు తడిసిపోతున్నాయని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని అసలు ఇప్పుడు ఉన్న ధాన్యమే కొంటలేరనీ,ఇక క్వింటాలుకు ఐదు వందల భోనస్ ఎప్పుడిస్తారని రైతులు అంటున్నారని పేర్కొన్నారు.
కరీంనగర్ లో కాంగ్రెస్,బీజేపీ ఒక్కటై ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు.బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదుకొత్తలు తేలేదనీ
బండి సంజయ్ మతరాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని,కానీ ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న గుడులకు ఐదు కొత్తలు కూడా తీసుకురాలేదని అన్నారు.తను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కొత్తపల్లి-మనోహరబాద్ వరకు రైల్వేలైన్ తెచ్చానని,మరో ఏడాదిలో వేములవాడ కు రైలు వస్తుందన్నారు.కొండగట్టు ఆలయం రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో 332 ఎకరాల ఫారెస్ట్ భూములను కొండగట్టు ఆలయానికి అప్పగించడం జరిగిందన్నారు.కరీంనగర్ 25 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకొచ్చానని పేర్కొన్నారు.ఐదేళ్లలో అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తీసుకురాని బండి సంజయ్ ఇప్పుడు ప్రజలను ఎలా ఓట్లు అడుగుతున్నారని అన్నారు.
ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేదని దుయ్యబట్టారు.ప్రజా సమస్యలపై తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతునవుతాననీ, ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్,రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవిరామకృష్ణ రావు,మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్,ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య,సింగిల్ విండో చైర్మన్ బిళ్ళ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ యువజన నాయకుడు మంద శ్రీరామ్

-బండి సంజయ్ సమక్షంలో మంద శ్రీరామ్ ఆధ్వర్యంలో బీజేపీ లో చేరిన
- ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బీనవేణి వెంకటేశం,
- మంద రవి, ఎలిగేటి వికాస్,అనుమాండ్ల రాజశేఖర్,
-150 మంది యువకులు, మహిళలు

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ జరిగిన బీజేపీ సమావేశం లో కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మంద శ్రీరామ్ బీజేపీ లో చేరారు. మంద శ్రీరామ్ తో పాటు 150 మంది యువకులు, మహిళలు కూడా బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ లో చేరిన మంద శ్రీరామ్ మాట్లాడుతూ బీజేపీ పట్ల, దేశ రక్షణ లో ప్రధాని మోడీ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు నచ్చి, అలాగే మోడీ ప్రధాని అయిన తర్వాతనే భారత దేశం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో ముందుకు పోతుందని, ఇవన్నీ నచ్చి బీజేపీ పట్ల ఆకర్షతులమై తను, తనతో పాటు యువకులు, మహిళలు అందరమూ బారతీయ జనతా పార్టీ లో చేరామని అన్నారు అలాగే రాబోయే రోజుల్లో తన వంతుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో అధిక సంఖ్య లో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

బిటిపిఎస్ లో ఘనంగా రంజాన్ "ఈద్ మిలాప్ "

ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న

భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్
రంజాన్ పండుగ అనంతరం ముస్లిం సోదరులు ముస్లిమేతరులతో ఆనందంగా జరుపుకునే ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని మణుగూరు పట్టణ బిటిపిఎస్ విద్యుత్ కేంద్రంలో ముస్లిం ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ముస్లిం ఉద్యోగులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఒకరి పండుగలను ఒకరు జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక అతిథి జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు ఎస్. కె. బాసిత్
మాట్లాడుతూ మతం మంచిని మానవత్వాన్ని నేర్పాలని, మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడేనని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజం లో సుఖసంతోషాలు శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిటిపిఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి

పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా
ఎర్ర జెండా బలపడితేనే శ్రామికవర్గానికి మనుగడ
మేడే స్ఫూర్తి సదస్సులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,
ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఏప్రిల్.24/ అక్షరం న్యూస్:
పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. మేడే వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు వట్టికొండ వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన "మేడే స్ఫూర్తి సదస్సు"లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి వీరాస్వామి, నరాటి ప్రసాద్, జె గట్టయ్య, రాములు, రాము, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, గొనె మని, సుధాకర్, శేషగిరి రావు, కిష్టాఫర్, ఎర్రగాని కృష్ణ, లక్ష్మీనారాయణ, భరణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్. ఐ. ఏ. ఎఫ్. ఐ సమావేశానికి భద్రాద్రి టీమ్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 24 /అక్షరం న్యూస్ :
భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య" (ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ) జనరల్ బాడీ మీటింగ్ నెల్లూరులో ఈనెల 26 న జరగనుంది .భారత దేశంలోనే మొదటి సారిగా ఈ మహాసభకు ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు,అలాగే ఎస్ సి జెడ్ అధ్యక్ష, కార్యదర్శి, 3 రాష్ట్రాల నుండి 7 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొంటున్నారని ఈ సమావేశంనకు సుమారు 2000 ల మంది పైన డెలిగేట్స్ హాజరు అయ్యే ఈ మహాసభకు తెలంగాణ ప్రాంతం వరంగల్ డివిజన్ భద్రాచలం బ్రాంచ్ నుండి యూనియన్ సీనియర్ నాయకులు గట్టు వెంకటాచారీ, వీరభద్రం, వాసిరెడ్డి రాజేంద్ర ప్రసాద్ లకు ఆహ్వానం అందింది

చిరు వ్యాపారులకు అండగా బీఆర్ఎస్

- రోడ్డు వెడల్పు పేరుతో భూకబ్జాలు
- న్యాయపరంగా ఎదుర్కొంటాం
- పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 అక్షరం న్యూస్
చిరు వ్యాపారులకు నష్టం జరుగుతే ఊరుకునేది లేదని వారికి భారత రాష్ట్ర సమితి అండగా నిలుస్తుందని పెద్దపల్లి పార్లమెంటు బి ఆర్ ఎస్అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో భూ కబ్జాలకు పాల్పడడానికి ఇక్కడ కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనా చిరు వ్యాపారులకు నష్టం జరిగితే సహించేది లేదని అవసరమైతే న్యాయ పరంగా ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు.గోదావరిఖని లో లక్ష్మీ నగర్, శివాజీ నగర్, హనుమాన్ నగర్ రోడ్డు వెడల్పు బాధితులను కలిసి సమస్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అడిగి తెలుసుకున్నారు.చిరు వ్యాపారులకు వ్రాత పూర్వకంగా భరోసా ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం చట్ట విరుద్ధంరోడ్డు వెడల్పు పేరుతో భూ కబ్జాలకు ప్రయత్నాలు చేస్తున్నారు.అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తే ఊరుకునేది లేదు.నోటీసులు కలెక్టర్, మున్సిపాలిటీ అధికారులు నోటీసులు ఇవ్వాలి.. కాని ప్రైవేటు వ్యక్తులు ఇండ్లను ఎలా ధ్వంసం చేస్తారు...ఇలా అభివృద్ధి పేరుతో దౌర్జన్యాలు చేసి కూల్చివేస్తే ప్రజా వ్యతిరేకత తప్పదుచిరు వ్యాపారులకు, రోడ్డు వెడల్పు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది..

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి : సురేష్ శెట్కార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 24/అక్ష రంన్యూస్:
జహీరాబాద్ పార్లమెంట్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సురేష్ శె ట్కార్ బుధవారం నామినేషన్ దాఖలు చే శారు సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికా రి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి తన నామి నేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీ ర్ అలి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దా మోదర రాజ నరసింహ ఎల్లారెడ్డి నియోజ కవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు

తుపాకీ మిస్ఫైర్..

ఛాతిలోకి బుల్లెట్ దూసుకెళ్లి సిఆర్పిఎఫ్ డీఎస్పీ మృతి

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ :
సీఆర్పీఎఫ్ క్యాంపులో గన్ మిస్ఫైర్ అయి డీఎస్పీస్థాయి అధికారి శేషగిరి మృతి చెందినట్లు తెలుస్తోంది. చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామంలోని క్యాంపులో బుధవారం ఈ ఘటన జరిగింది. పూసుగుప్ప సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో శేషగిరి విధులు నిర్వహిస్తున్నారు.ఛాతిలోకి బుల్లెట్ దూసుకెవెళ్లడంతో శేషగిరిని చికిత్స నిమిత్తం హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు సమాచారం. ఇది మిస్ఫైరా లేక ఆత్మహత్యనా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. .

ఇంటర్ ఫలితాల్లో భద్రాచలం మైనారిటీ గురుకులం బాలురకళాశాల విద్యార్థుల ప్రభంజనం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో భద్రాచలం మైనార్టీ గురుకులం కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకు మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం లో హెచ్ ఈ సి మరియు సి ఈ సి నుండి 19 కి గాను 18 ఉత్తీర్ణులయ్యారని, మొదటి సంవత్సరం లో హెచ్ ఈ సి మరియు సి ఈ సి నుండి 27 కు గాను 26 ఉత్తీర్ణులయ్యారని తెలిపారు, ఇందులో ఇంటర్ ద్వితీయ సంవత్సరం నందు విద్యార్థులు 1000కి గాను 940, 898, 890, 881, 876, 872, 857 మార్కులు సాధించారని, ప్రథమ సంవత్సరం నుండి 500కు గాను 450,444, 433, 432, 429, 428, 419 మార్కులు సాధించారని, వీరియందు 70 శాతం విద్యార్థులు ఏ గ్రేడ్ మరియు మిగతా వారు బి గ్రేడ్ సాధించారని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ప్రణాళికా బద్ధంగా, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం చేయడం వల్లనే మారుమూల గ్రామాలనుండి వచ్చిన అతి సాధారణ విద్యార్థులచే ఇంగ్లీష్ మీడియం లో రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించగలిగామని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యతో పాటు, చక్కని ఆహారం, క్రీడలు, ఇతర మనోవికాసానికి చెందిన కార్యక్రమాలు, ఇంటర్ తర్వాత ఉన్నత చదువులు కోసం కేంద్ర స్థాయి విశ్వవిద్యాలయాల్లో ఎల్.ఎల్.బి, సి ఎ, సీఎంఏ, సి యు ఈ టి వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ సదుపాయాలను పేద మైనారిటీ మరియు మైనార్టీయేతర విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ కోరినారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఒట్టేసి దేవుడితో రాజకీయాలు చేసే మీరా... బీజేపిని విమర్శించేది?

-అభ్యర్థిని కూడా ప్రకటించుకోలేని అసమర్థులా.... నన్ను ఓడించేది?
-57 ఏళ్లలో బాత్రూంలు కూడా కట్టివ్వకుండా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్ మోదీని విమర్శించడమా?
-పదేళ్లలో ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ నీతి సూత్రాలు వల్లిస్తున్నడు
-ప్రజా సమస్యలై పోరాడి ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినందుకు కేసీఆర్ నాపై కక్ష కట్టిండు
-చేసిందే చెప్పే మహానాయకుడు నరేంద్రమోదీ
-కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది
-మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి
-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్
-కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్
-బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్, బీజేపీ నాయకులు
-కాషాయ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్

చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్24 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో చొప్పదండి పట్టణానికి చెందినబీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మంద శ్రీరామ్, అనుమాండ్ల రాజశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవెని వెంకటేశం, వర్ధక సంఘం మాజీ అధ్యక్షులు సిరిపురం గంగారాం, మంద అంజయ్య ,మంద రవి, కున వెంకటేష్, చీకట్ల అనిల్, ఎలిగేటి వికాస్, ఉతర్ల సందీప్, మధు,రాజు, ఆకాష్, వంశీ, వరుణ్,కన్ని, శ్రీకాంత్,నరేష్, రుద్ర సాయి తదితరులను బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గారు కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మాట్లాడుతున్నరు. మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు, వాళ్లు మాట్లాడితే కరెక్టట నేను మాట్లాడితే తప్పట ఇదేం న్యాయం?. నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు."ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ రావ్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కేంద్రంలోని నరేంద్రమోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని కోరుతున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయారు. నరేంద్రమోదీ హామీలివ్వకుండా అధికారంలోకి వచ్చినా ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నడు. మోదీ చేసిందే చెబుతారు. చెప్పిందే చేస్తారని అన్నారు.

ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దేశం, ధర్మం గురించి దేవుడి గురించి మాట్లాడితే ఆయనకేమీ ఏమీ పనిలేదు,దేశం, ధర్మమంటూ మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తారు.. మరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం? అని అన్నారు.

ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తారట. ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా.. ఎందుకు చేయరు? పార్లమెంట్ ఎన్నికలైపోంగనే స్థానిక సంస్థలు కూడా నిర్వహించి ఓట్లు దండుకున్నా.. రుణమాఫీసహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేయాలని ప్రభుత్వం ప్లాన్ వేసింది. అందుకే ఈ కపట నాటకమాడుతూ దేవుడిమీద ఒట్టేసి రాజకీయం చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, బోనస్ ఇచ్చేదాకా వెంటాడతాం. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయి. వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరు? వీటి కోసం కొట్లాడి కాంగ్రెస్ మెడలు వంచేదాకా పోరాడేది బీజేపీయే, కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినానే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నడు అని అన్నారు.

అదే విధంగా 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ను నిలదీస్తుంటే... నన్ను ఓడించాలని బీఆర్ఎస్ తో కలిసి ఇక్కడున్న కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నరు.. నేనడుగుతున్న నేనడుగుతున్నా... మహిళలకు నెలనెలా రూ.2,500లు బ్యాంకులో జమ చేస్తామన్నరు. ఎందుకు ఇవ్వలేదు? వృద్దులు, వితంతవులు, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచి నెలనెలా ఇస్తామని ఎందుకివ్వలే? ఇండ్లు లేని వాళ్లందరికీ ఇంటిజాగాతోపాటు 5 లక్షల సాయమందిస్తామని ఇంతవరకు ఒక్కరికైనా ఇచ్చారా? రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా కింద 15 వేల ఆర్థిక సాయం, రైతు కూలీలకు 12 వేల సాయమందిస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నా ఎందకు బోనస్ ఇవ్వలేదు? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చి చదువుపై భారం పడకుండా చూస్తామన్నారు. ఒక్కరంటే ఒక్క విద్యార్థికైనా భరోసా కార్డు ఇచ్చారా?రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తాం. వడ్లు, మిర్చి, మొక్కజొన్న, మిర్చి, పసుపు సహా పంటలకు క్వింటాలుకు 5 వందల చొప్పన బోనస్ ఇస్తామన్నరు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామన్నరు. వడ్ల కల్లాల వద్ద రైతులు అల్లాడుతున్నరు. ఎంతమందికి బోనస్ ఇచ్చారు? ఎంత మంది వద్ద తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొన్నారు? బీఆర్ఎస్ హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని స్కూళ్లు తెరిపించారు?స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులు అప్పగిస్తామన్నారు. ఎన్ని నిధులిచ్చారని అన్నారు.

మోదీ బాత్రూంలే కాదు.. అన్ని కట్టించిండు. మోదీ ఇండ్ల కోసం నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. పంచాయతీలకు వేల కోట్ల నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం ఇస్తుంటే కేసీఆర్ బొమ్మలు పెట్టుకున్నరు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ రాచిరంపాన పెట్టిండు. మోదీని విమర్శిస్తున్న ఇక్కడున్న కాంగ్రెస్ నేత(పొన్నంను ఉద్దేశించి) ఆనాడు ఎందుకు కేసీఆర్ పై కొట్లాడలేదు? ప్రజలు ఆనాడు అల్లాడుతుంటే ఈ నేత యాడ పడుకున్నడు? మోదీ చేసిన అభివృద్ధి పనులన్నీ ఆ నాయకుడికి కన్పించడం లేదు. మోదీ బాత్రూంలు కడితే ఓట్లేస్తరా? అని చులకన ఆ నేతను అడుగుతున్నా... 57 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ బాత్రూంలు కూడా కట్టియ్యకుండా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే... మోదీ అందరికీ బాత్రూంలు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహా నాయకుడని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియదు, ఒకాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడట. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయ్యిందట. ఇయాళ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు బీజేపీని ఓడిస్తామని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, అసెంబ్లీ ప్రబరి రాజేష్, మేకల ప్రభాకర యాదవ్, రాజన్నల రాజు, పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్ , అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, జీట్ట కుమార్, బొడిగ సురేష్, తాదురి రామక్రిష్ణ, వడ్లురి సుధాకర్, గుండేటి శివకృష్ణ, రాజేందర్ శ్రావణ్ మధు తదితరులు పాల్గొన్నారు

బీజేపీలో చేరిన వస్త్ర వర్తక సంఘం మాజీ అధ్యక్షులు సిరిపురం గంగారం

-ఎంపీ బండి సంజయ్ సమక్షంలో బీజేపీ లో చేరిక

చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ జరిగిన బీజేపీ సమావేశం లో కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో చొప్పదండి పట్టణ వస్త్ర వర్తక సంఘం మాజీ అధ్యక్షులు సిరిపురం గంగారం బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ లో చేరిన గంగారం మాట్లాడుతూ బీజేపీ పట్ల, దేశ రక్షణ లో ప్రధాని మోడీ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు నచ్చి, అలాగే మోడీ ప్రధాని అయిన తర్వాతనే భారత దేశం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో ముందుకు పోతుందని, ఇవన్నీ నచ్చి బీజేపీ పట్ల ఆకర్షతులమై తను, బారతీయ జనతా పార్టీ లో చేరానని అన్నారు అలాగే రాబోయే రోజుల్లో తన వంతుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల సంక్షేమం

- బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక...
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ...

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్24/ అక్షరం న్యూస్:

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తోనే సాధ్యమని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీలి రాజయ్య, మాజి ప్యాక్స్ చైర్మెన్ సుతారి రాజేందర్, మండల ఉపాధ్యక్షుడు బొల్లపెల్లి లక్ష్మయ్య తో పాటు 250 మంది కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వ్యవస్థలు స్వతంత్రంగా, సక్రమంగా పని చేసేలాగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఉంటుందని, గత ప్రబుత్వ పాలనలో కొందరు నాయకులు చట్టాన్ని చుట్టంగా నడిపించి నడిరోడ్డు పైన హత్యలు చేసి తిరుగుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పనుల్లో అవినీతి కమిషన్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు, పి ఎ సి ఎస్ చైర్మెన్ ఇనగంటి బాస్కర్ రావు, సీనియర్ నాయకులు కోలేటి మారుతి, యువజన కాంగ్రెస్ నాయకుడు జెమిని గౌడ్, రఫిక్, లల్లూ, మహేశ్ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ : సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్. ఓ. కార్యాలయం బయట, లోపల గడియారం ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా నిర్వహించాలని అన్నారు. ఖచ్చితమైన కారణాలు ఉంటే మాత్రమే నామినేషన్ తిరస్కరణ చేయాలని అన్నారు.నామినేషన్ స్క్రుటిని ప్రక్రియ ముగిసిన తర్వాత ఆమోదించిన నామినేషన్ వివరాలు హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. ఏప్రిల్ 29 నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటిలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్,సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. పోటిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రుపొందించి ఆ సమాచారం

దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం అందేలా చూడాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పిఓ మాట్లాడుతూ ఓటర్ల తుది జాబితా రూపొందించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అందించాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణి పకడ్బందిగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమేషన్ ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అన్నారు.

ప్రభుత్వం మరియు ప్రజల యొక్క సమిష్టి కృషితో భద్రాద్రి జిల్లాలో మలేరియా తీవ్రత తగ్గుముఖం డిఎం.హెచ్. ఓ డా.శిరీష

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్ బీప్రభుత్వం మరియు ప్రజల యొక్క సమిష్టి కృషితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మలేరియా తీవ్రత తగ్గుముఖం పట్టిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.జేవీఎల్ శిరీష పేర్కొన్నారు. డిఎం .హెచ్. ఓ డాక్టర్ జేవీఎల్ శిరీష మరియు మలేరియా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పి.స్పందన మాట్లాడుతూ

'మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేయండి అనే నినాదంతో మొదలైన మలేరియా పై యుద్ధం గత 8 సంవత్సరాలలో ప్రభుత్వం మరియు ప్రజల యొక్క సమిష్టి కృషితో మన జిల్లాలో మలేరియా తీవ్రతను చాలా వరకు తగ్గించడం జరిగింది. మలేరియాకు 14 రోజులు ఖచ్చితంగా చికిత్స అందించాలని, లేకపోతే అది రిక్రూయెంట్ మలేరియాగా తిరగబడుతుందని, మలేరియా కు పూర్తి చికిత్స ప్రభుత్వ ఆసుపత్రుల యందు ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. మలేరియా పై ప్రజలో అవగాహన కల్పిస్తూ, మలేరియా జ్వరం వచ్చిన వారి రక్తపూతలు వెంటనే సేకరించి గుర్తించడం, మరియు తక్షణ చికిత్స ఇస్తున్నామని , 2030 కల్లా మలేరియాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు.

ఇంటర్ ఫలితాల్లో భళా గిరిబిడ్డలు...!

టాపర్స్ గా భద్రాచలం గురుకులం బాలికలు
రాష్ట్రస్థాయి అత్యున్నత మార్కులు కైవసం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు తమదైన శైలిలో సత్తా చాటి రాష్ట్రస్థాయిలోనే టాప్ మార్కులను కైవసం చేసుకున్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి.పూజ 467/470, పి.ప్రత్యూష 465/470, ప్రథమ సంవత్సరం బైపిసి లో పి.అనిత 427/470, కే.జోగిత 427/470, ఏ.జీవన స్రవంతి 426/470, పి.నిహారిక 426/470 జె.నందిని 426/470, ప్రథమ సంవత్సరం హెచ్ఈసి గ్రూపులో వై.సుహిత 463/500, ప్రథమ సంవత్సరం సిఇసి గ్రూపులో ఎస్.శశివర్ధిని 450/500, ప్రథమ సంవత్సరం ఒకేషనల్ గ్రూపులో ఏటీలో బి. నవ్య 486, ప్రథమ సంవత్సరం ఐఎం గ్రూపులో బి.లక్ష్మీ ప్రసన్న 486, ప్రథమ సంవత్సరం సిఎస్ గ్రూపులో కే శ్రీలత 483, టి మానస 482, ప్రథమ సంవత్సరం పి.ఎస్.టి.టి గ్రూపులో బి.సుప్రజ 483 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో కె. చందన 982, ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో పి. శ్రావణి 978, బి. అనుశ్రీ 978, ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో ఏ. స్లోమిని 957, ఈ నాగేశ్వరి 951, ద్వితీయ సంవత్సరం హెచ్.ఈ.సి గ్రూపులో జి.సంధ్య 956, ఏం దీపిక 956, ద్వితీయ సంవత్సరం ఏటిలో కే.శాలిని 984, ద్వితీయ సంవత్సరం ఐఎం గ్రూపులో టీ.ప్రమీల 955, ద్వితీయ సంవత్సరం సి.ఎస్ గ్రూపులో బి.కీర్తి 983 సాధించారు. అత్యున్నత మార్కులు సాధించిన బాలికలను అభినందించిన ప్రిన్సిపల్ భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు అత్యున్నత మార్కులు కైవసం చేసుకుని తమ ప్రతిభ చాటటం పట్ల ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. గిరిజన గురుకుల సొసైటీ ఉన్నతాధికారులు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ప్రతీక్ జైన్ గారు, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి శ్రీ వెంకటేశ్వర రాజు నిరంతర పర్యవేక్షణ, కళాశాల అధ్యాపకులు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా బోధన, అధ్యాపకేతర బృందం సహకారంతో ఈ చక్కని ఫలితాలు రావడానికి కారణమని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వెల్లడించారు. అటు జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీటు తదితర ఉన్నత కోర్సుల్లో సీట్లు సాధించడంతోపాటు, ఇంటర్లో కూడా తమ కళాశాల గిరిజన బాలికలు రాణించటం సంతోషంగా ఉందన్నారు.

ఇంటర్ మార్కులలో విజయ డంకా మోగించిన చొప్పదండి శ్రీ చైతన్య కళాశాల

చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)
బుధవారం రోజున ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 972,972,968,962,956,956,949,947,946,,932,930,930,913,905,901మార్కులు,ప్రథమ సంవత్సరంలో, 466,457,457,451,447,437,437,430,428,423,409,400 మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, స్వప్న, గంగధర్ పాల్గొన్నారు

ఇంటర్ ఫలితాలలో వికసించిన లిటిల్ ఫ్లవర్స్ విద్య కుసుమాలు

మరోసారి రాష్ట్రస్థాయి అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు
విద్యార్థి అధ్యాపకుల సమిష్టి కృషి ఈ విజయం
లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 24 /అక్షరం న్యూస్ : 2024 తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే మొదటి స్థానంతో పాటు అత్యధిక రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఇంటర్ విద్యా ప్రపంచంలో సరికొత్త రికార్డును సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎండి సన తబస్సు%శీ% హాల్ టికెట్ నెంబర్. 2444103093. 467/470 మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మొదటి స్థానం తోపాటు రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించింది. అదేవిధంగా కె జాహ్నవి హాల్ టికెట్ నెంబర్ 2 4 4 4 1 0 4 316 .466/470. జి జోష్ణప్రియ హాల్ టికెట్ నెంబర్ 2 4 44 1 0 4 3 1 7.466/470. బి మోక్షిత హాల్ టికెట్ నెంబర్ 2 4 4 4 1 0 3 7 1 0.466/470. ఎన్ లిఖిత హాల్ టికెట్ నెంబర్ 2 4 4 4 1 0 3 16 9.466/470. డి. దివ్యదర్శని హాల్ టికెట్ నెంబర్ 2 4 4 4 1 0 3 1 18. 463/470. టి ఎస్ ఎస్ హెచ్ వంశీధర్ హాల్ టికెట్ నెంబర్ 2444103657. 461/470
జి తన్మై కుమారి హాల్ టికెట్ నెంబర్ 2 4 4 4 1 0 3 1 8 6..461/470. కె.హేమ కనక మహాలక్ష్మి హాల్ టికెట్ నెంబర్ 2444103398. 461/470 వంటి అత్యధిక మార్కులను సాధించి ఎంపీసీ విభాగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు విద్యార్థులు నిలిచారు. అదేవిధంగా బైపిసి విభాగంలో వి.గ్లోరీ హాల్ టికెట్ నెంబర్ 2444103633 436/440 మార్కులు సిహెచ్ శశి ప్రియ హాల్ టికెట్ నెంబర్ 2444103040. 420/440 మార్కులు డి. శ్రావిక హాల్ టికెట్ నెంబర్ 2444103034 417/440 మార్కులు ఏస్.కె సోనియా హాల్ టికెట్ నెంబర్ 2444102994 409/440 పి. టోనీ వికాస్ హాల్ టికెట్ నెంబర్ 2444103027 406/440 మార్కులు సాధించి సత్తా చాటారు వీరితో పాటు సి ఈ సి గ్రూప్ లో ఎండి అర్షియ సుల్తానా హాల్ టికెట్ నెంబర్ 2444103058. 489 /500మార్కులు సాధించి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు. మొదటి సంవత్సరం తో పాటు ద్వితీయ సంవత్సర ఫలితాలలో కూడా విద్యార్థులు అసాధారణ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సుహాన అఫ్జా హాల్ టికెట్ నెంబర్ 2444203388 989 /1000మార్కులతో భద్రాచల కీర్తి ప్రతిష్టలను రాష్ట్రవ్యాప్తంగా వికసింప చేశారు. అదేవిధంగా వి. ప్రవళిక హాల్ టికెట్ నెంబర్ 2444203303. 988 /1000మార్కులు. వి. పూజిత హాల్ టికెట్ నెంబర్ 2444203216. 983 /1000మార్కులు బి. మాధుర్య హాల్ టికెట్ నెంబర్ 2444203305. 983/1000 మార్కులు కె. నిఖిల్ హాల్ టికెట్ నెంబర్ 2444203380. 983/1000 మార్కులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలకు ఎదురులేదని మరోసారి రుజువు చేశారు అదేవిధంగా ఆర్ యశస్వి హాల్ టికెట్ నెంబర్ 2444203268 981 /1000 .యు .యశ్వంత్ బాలాజీ హాల్ టికెట్ నెంబర్ 2444202902. 980/1000 మార్కులు సాధించటంతో పాటు బైపీసీ విభాగంలో కూడా ఎండి. షమ ఆర హాల్ టికెట్ నెంబర్ 2444202802. 986/1000 మార్కులు ఎస్కె నూర్జహాన్ హాల్ టికెట్ నెంబర్ 2444203954. 979/1000 మార్కులు. ఎన్ .నితిన్ కుమార్ హాల్ టికెట్ నెంబర్ 2444203197. 978/1000 మార్కులు పి.భాను శ్రీ హర్షిత హాల్ టికెట్ నెంబర్ 2444202809. 977/1000 మార్కులతో సత్త చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఇంటర్ విద్యా సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో 49 మందికి 400కు పైగా మార్కులు సాధించి గత రికార్డులు అన్నిటిని చెరిపివేశారని స్పష్టం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. భవిష్యత్తులో విద్యాసంస్థలు మరెన్నో ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి విజయానికి కారుకులైన అద్యాపిక అధ్యాపకులను పాటు తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకుడు ఎండి బషీర్ ఆధ్యాత్మిక అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాపుకృష్ణ

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్
టీబిజికేఎస్ కార్మిక సంఘం ఏర్పాటు నుంచి కొత్తగూడెం కు చెందిన కాపు కృష్ణ అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ , ఎన్నికలు ఏవైనా బొగ్గుగని ఏరియలలో టిబి జికెఎస్ జెండా ఎగురవేసేలా కృషి చేయడమే కాకుండా ,బొగ్గుగని కార్మికులను ఏకం చేసి టిబిజికెఎస్ కార్మిక సంఘాన్నీ కంటికి రెప్పలా కాపాడిన కాపు కృష్ణ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా అవకాశం రావడం పట్ల కార్మికులు,కార్మిక నేతలు ,బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని లో జరిగిన రాష్ట్ర తెలంగాణ బొగ్గుగని కార్మిక సంగం (బిఆర్ఎస్) అనుబంధ సంఘం సమావేశంలో రాష్ట్ర తెలంగాణ బొగ్గు గని కార్మికసంగం రాష్ట్ర అధ్యక్షుడిగా మిరియాల రాజి రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కాపుకృష్ణ ను కార్మిక సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చత్రపతి శివాజీ యువసేన సేవలు అభినందనీయం.

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఎప్రిల్24/ అక్షరం న్యూస్:
సామాజిక సేవా దృక్పథంతో గత కొద్ది రోజులుగా కమాన్పూర్ చత్రపతి శివాజీ యువసేన సబ్యులు సేవలు చేయడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలోని అంబలి పంపిణీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు అనంతరం యువసేన సభ్యులతో కలిసి అంబలి పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజిక సేవ చేయాలనే లక్ష్యం తో అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభానికి ముందుకు వచ్చిన చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపల్లి సతీష్ మరియు సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, సీనియర్ నాయకులు కోలేటి మారుతి, అన్వర్, రంగు సత్యనారాయణ, భుంపెల్లి రాజయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు జెమినీ గౌడ్, రఫీక్, లల్లు, మహేష్ మరియు చత్రపతి శివాజీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

మతాలద్వారా మానవీయ విలువలు పెంపొందాలి

– మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్
– మతమేదైన మానవత్వం గొప్పది కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు
–ఉపవాసాల వల్ల ప్రతి మనిషిలో మార్పు రావాలి జమాఅతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహామండలి సభ్యులు: సాదిక్ అహ్మద్
–జమాఅతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో చిన్నబజార్ లో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్
మతమేదైన మానవత్వం గొప్పదని, మనుష్యులు అందరు ఒక్కటే అని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జమాఅతే ఇస్లామి హింద్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో చిన్న బజార్ జరిగిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కునంనేని మాట్లాడుతూ మతాలద్వారా మానవీయ విలువలు పెంపొందాలని , మతసామరస్యం వెల్లువిరయాలని అన్నారు. జమాఅతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహామండలి సభ్యులు సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ రమాజాన్ నెలలో కఠోర ఉపవాసాలు ప్రతి మనిషిలో మార్పు రావాలని, ఆ మార్పును మనిషిలో రాబోయే పదకొండు నెలలు ఉండేలా ఆచరించాలని అన్నారు.
రమాజాన్ ద్వారా పొందిన క్రమశిక్షణ మనకు ఉత్తమ మానవీయ విలువలు అన్ని రంగాలలో కనపర్చాలని అన్నారు. పౌరులు, ఉద్యోగ, వ్యాపార రంగాలలో ఉన్న ప్రతి వ్యక్తి లో ఆమార్పు ద్వారా ఒక సుందర సమాజం ఏర్పరచాలని అన్నారు. మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడేనని, మనమంతా ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. మనుషులంతా ఒక్కటేనని, కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ, మంచివారిగా జీవించాలని, రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమానురాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు. దివ్య ఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జహంగీర్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం జమాఅతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు ఫారూఖ్ యజ్దాని , మోరిశెట్టి భవాని ప్రసాద్ అధ్యక్షులు చిరూ వ్యాపారుల సంఘం, తాటిపల్లి శంకర్ బాబు అధ్యక్షులు తాటిపల్లి సేవ సమితి, మేకల నర్సింగరావు అధ్యక్షులు, చిన్నబజార్ గణేష్ ఉత్సవ కమిటి, పులి రాజశేఖర్ అధ్యక్షులు బంగారు వర్తకుల సంఘం, హన్స్ రాజ్ జకోటియా ఆర్ కె ట్రేడర్స్ ,పి.ఆర్.టీయూ జిల్లా అధ్యక్షులు దేవవరపు వెంకటేశ్వర రావు, అబ్దుల్ రహీం అధ్యక్షులు టైలర్స్ అసోసియేషన్, అబ్దుల్ బాసిత్, ముర్తుఝా ఖాన్ , ఇబ్రహీం, ఖుత్బొద్దిన్, ఖయ్యుమ్, మొహ్మద్ శరీఫ్, గాజీ సలావుద్దీన్ సౌద్, హుస్సేన్ ఖాన్, మస్తాన్, తాజుద్దీన్ ఖాన్, అబిద్ హుస్సేన్ ఆక్స్ఫర్డ్ టైలర్స్ ఎస్.ఐ. ఓ విద్యార్థి విభాగం అధ్యక్ష కార్యదర్శులు పెద్దమొత్తంలో వ్యాపారులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన యెర్రా కామేష్

ఖమ్మం జిల్లా /ఏప్రిల్.24 /అక్షరం న్యూస్
వచ్చే నెల 13న జరుగు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ స్థానానికి కొత్తగూడెం పట్టణానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ బుధవారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలు తొంబై శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తుందని,అన్ని పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్స్ కేటాయిస్తూన్నాయని బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే జనరల్ స్థానాల్లో బీసీ,ఎస్సీ లకు టిక్కెట్లు కేటాయిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు పరచడమే బీఎస్పీ లక్ష్యమని కావున బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు
ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా ఇంచార్జ్ మెకతోట పుల్లయ్య,ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు,గంధం మల్లికార్జున్ రావు, మిరియాల నాగరాజు, బి.ఉపేందర్, సాయిఅల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రపంచంలోనే సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు

మత సామరస్యానికి ప్రతీక "ఈద్ మిలాప్"

– ప్రజాస్వామ్య పండుగ ఎన్నికలు, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
– భిన్నత్వంలో ఏకత్వం ఇదే మన దేశ ఔన త్వం జమతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యురాలు : అయేషా సుల్తాన

భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఏప్రిల్.24/ అక్షరం న్యూస్
మతసామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్ అని జమతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యురాలు అయేషా సుల్తాన మరియు సింగరేణి ఆసుపత్రి వైద్యురాలు డా. అర్చన అన్నారు. జమతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముజ్యాతిథిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ నేటి తరుణంలో ఎక్కడ చూసినా అన్యాయాలు ,ఘోరాలు ,దాడులు దుర్మార్గం అమానుషాలు జరుగుతూ ఉన్నాయని, స్వార్థపూరితమైన రాజకీయ పబ్బం కోసం రాజకీయ నాయకులు హిందూ ముస్లిం ఇతర వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి సమయంలో హిందూ ముస్లిం భాయి భాయి అంటూ మతసామరస్యానికి ప్రతీకగా జమాతే ఇస్లామీ హింద్ రుద్రంపూర్ మహిళ విభాగం ఆధ్వర్యంలో ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషం గా ఉందని ,రంజాన్ మాసంలో ఎంతో నిష్టగా ఉపవాసాలు ఉండి, పండగ జరుపుకున్న తర్వాత ఇలా అందరితో కలిసి ఈద్ మిలాప్ జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు. రంజాన్ పండుగ తర్వాత రానున్న ప్రజాస్వామ్య పండుగ ఎన్నికలని, ఓటు హక్కు గురించి వివరిస్తూ దానిని సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు. స్వార్థపూరిత రాజకీయ నాయకులను తరిమికొట్టాలని, భారతదేశ లౌకిక వాదాన్ని గురించి భిన్నత్వంలో ఏకత్వం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బాధ్యులు ఫాతిమా రజాక్, నజ్రా, శమిమ్ తదితర జమతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సభ్యురాలు ళ పాల్గొన్నారు.

ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించిన లిటిల్ ఫ్లవర్స్ యాజమాన్యం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 24 /అక్షరం న్యూస్ : ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను అందిపుచ్చుకుంటూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు మరోసారి తన మార్క్ ని చూపిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి నూతన అధ్యనానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు ఆ విజయానికి కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల ఆవరణలో శాలువా తో సన్మానించి మెమంటోలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు భావోద్వానికి గురై ఆనంద భాష్పాలను రాల్చారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధించిన విజయంలో తల్లితండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. గత పది ఏళ్ల నుండి ఉమ్మడి జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలు ఈ సంవత్సరం కూడా అసాధారణ ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలిచిందని ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపిక అధ్యాపకులను విద్యార్థులు యొక్క తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో సమిష్టి సహకారంతో మరెన్నో విజయాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు అందుకుంటుందని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ ను చూపించిన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా విద్యాసంస్థల యాజమాన్యం సన్మానించడం అభినందించదగ్గ విషయమని పట్టణ ప్రముఖులు విద్యా మేధావులు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా ఆక్స్ఫర్డ్ పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలు

అలరించిన చిన్నారుల ఆట,పాట

కరీంనగర్/చిగురుమామిడి/ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలు, ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య, కరస్పాండెంట్ కున సంపత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా టస్మా చైర్మన్ యాదగిరి శేఖర్ రావు, ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి అందే స్వప్న-స్వామి హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు విద్య దశ నుంచే క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, మంచి విజయాలు సాధించాలని అన్నారు.అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారని, చదువు అనేది లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే భవిష్యత్తులో బంగారు బాట వేసిన అవకాశం ఉందని అన్నారు. ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యంతో ముందుకు విద్యార్థులు వెళ్లాలని,విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ముందు ఉంటుందన్నారు. తండ్రి లేని పిల్లలకి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ ఇవ్వడం, తల్లిదండ్రులు లేని పిల్లలకి ఉచిత విద్య అందిస్తున్న, ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య, కరస్పాండెంట్ కున సంపత్ ను వారు అభినందించారు. విద్యార్థులు చేసిన పలు నృత్యాలు, ఆట,పాట, అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విస్డం పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య సంపత్, బాలభారతి ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నామ నాగేశ్వరరావు ఆస్తులు రూ.155 కోట్లు

ఖమ్మం, ఏప్రిల్24: ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కుటుంబానికి రూ.155.90కోట్ల విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయి. ఇందులో 95.47 ఎకరాల వ్యవసాయ భూములు, రెండున్నర కిలోల బంగారం, రూ.కోటి విలువైన కారు, భవనాలు, షేర్లు ఉన్నాయి. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. మొత్తం ఆస్తిలో నామ పేరిట రూ.71.68 కోట్లు, భార చిన్నమ్మ పేరిట రూ.78.25కోట్లు, అవిభాజ్య కుటుంబానికి రూ.5.96కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి.

ఇందులో రూ.72 కోట్ల చరాస్తులు ఉండగా నామ పేరిట రూ.56.97 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. నామ సతీమణి పేరిట రూ.15.05 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. ఇందులో రూ.కోటి విలువ చేసే రెండున్నర కిలోల బంగారం, రూ.1.13కోట్లు విలువ చేసి ఆడీ కారు ఉన్నాయి.
అవిభాజ్య కుటుంబ ఆస్తి కింద రూ.50వేలు ఉంది. నామ కుటుంబానికి ఖమ్మం, వరంగల్ జిల్లాలతో పాటు, ఏపీ, కర్ణాటక, గోవా, న్యూఢిల్లీ తదితర ప్రాంతాల్లో భూములు, భవనాలు కలిపి రూ.83.87 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తుల్లో రూ.23.70 కోట్ల విలువైన 95.47 ఎకరాల భూములు ఉన్నాయి. ఇందులో నామ పేరిట 45.42 ఎకరాలు, ఆయన సతీమణి పేరు మీద 25.04 ఎకరాలు, అవిభాజ్య ఆస్తిలో 27.35ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. నామ నాగేశ్వరరావుపై రెండు కేసులు ఉన్నాయి.

పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి ఆస్తి 22.65 కోట్లు

4 పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసేకు రూ.22.65 కోట్ల విలువైన ఆస్తులు, రూ.64.49 లక్షల అప్పులు ఉన్నాయి. ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం.. శ్రీనివాస్ గొమాసేకు రూ.54.50 లక్షల విలువైన చరాస్తులు, ఆయన భార్య పేరిట రూ.27.76 లక్షల చరాస్తులు ఉన్నాయి. అలాగే, శ్రీనివాస్ పేరిట రూ.22,40,51,375 విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. ఆయన భార్య పేరిట స్థిరాస్తులు లేవు.

శ్రీనివాస్ చేతిలో రూ.2 లక్షలు, ఆయన భార్య వద్ద రూ.1.50 లక్షల నగదు ఉంది. శ్రీనివాస్ పేరిట రెండు కార్లు ఉన్నాయి. ఆయనకు వివిధ బ్యాంకుల్లో రూ.64,49,145 రుణాలు ఉన్నాయి. శ్రీనివాస్ పేరిట రూ.7.50 లక్షల విలువైన పది తులాల బంగారు ఆభరణాలు, ఆయన భార్య పేరిట రూ.26.25 లక్షల విలువైన 35 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. శ్రీనివాస్ గొమాసేపై ఎటువంటి. కేసులు లేవు.

రూ.44 కోట్ల ఆస్తులు.. మూడు తుపాకులు

నల్లగొండ, ఏప్రిల్ 24 : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి వద్ద మూడు లైసెన్స్‌డ్ తుపాకులు ఉన్నాయి. ఆయనకు రూ.44.63 కోట్ల విలువైన ఆస్తులు, రూ.17.41 కోట్లకు పైగా అప్పులు ఉన్నాయి.. రఘువీర్ రెడ్డికి రూ.44.63.53.628 విలువైన స్థిర, చరాస్తులు, వివిధ బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల్లో రూ. 17,41,50,000 వ్యక్తిగత రుణాలు ఉన్నాయి. పోలీసు శాఖ అనుమతితో ఆత్మరక్షణ కోసం రూ.2.50 లక్షల విలువైన మూడు లైసెన్స్‌డ్ తుపాకులు కొనుగోలు చేశారు. ఇందులో 0.32ఏపీబీ తుపాకీ, 0.12 బోర్ డీబీడీఎల్ గన్, 0.22 ఎన్‌పీబీ రైఫిల్ ఉన్నాయి. ఆయనపై రెండు కేసులు విచారణలో ఉండగా, వేర్వేరు పోలీసుస్టేషన్లలో మరో రెండు కేసులు ఉన్నాయి.

భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థికి 19.94కోట్ల ఆస్తులు

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి రూ.19,94,15,160 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయి. ఆయనకు రూ.7,63,79,660 విలువైన చరాస్తులు, రూ.12,30,35,500 విలువ చేసే స్థిరాస్తులు ఉన్నాయి. ఆయన భార్య డింపుల్ పేరిట రూ.7,17,45,500 స్థిరాస్తులు, రూ.1,60,50,808 చరాస్తులు ఉన్నాయి. చామలకు రూ.35,53,937 అప్పులు ఉండగా, ఆయన భార్యపేరిట రూ.37,94,436 అప్పు ఉంది. వేర్వేరు పోలీసుస్టేషన్లలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపై మూడు కేసులు నమోదయ్యాయి.

సొంత వాహనం లేని ఆరూరి

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ కుటుంబానికి రూ.28 కోట్లకు పైగా విలువైన స్థిర, చరాస్తులు ఉన్నా సొంత వాహనం లేదు. రమేశ్ పేరిట రూ.8,92,591, ఆయన భార్య కవితకుమారి పేరిట రూ.5,44,11,450 విలువైన చరాస్తులున్నాయి. రమేశ్ పేరిట రూ.12,20,50,000, ఆయన భార్య పేరిట 11.01కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. రమేశ్‌పై ఆరు కేసులు ఉన్నాయి.

వెంకట్రామిరెడ్డి కుటుంబ ఆస్తి 62.84 కోట్లు
మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కుటుంబానికి రూ.62,84,43,006 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయి. ఇందులో 3కిలోలకు పైగా బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలున్నాయి. ఆయనకు పెద్దపల్లి జిల్లా ఇందుర్తిలో రూ.7.88 లక్షల విలువైన ఎకరా 30 గుంటల వ్యవసాయ భూమి ఉంది.
కుత్బుల్లాపూర్‌లో 311 చదరపు అడుగుల ప్లాట్, శేరిలింగంపల్లిలో 830 గజాల ప్లాట్, తెల్లాపూర్‌లో 17 గుంటల భూమి ఉంది. రూ.6.62 లక్షల విలువైన వంద గ్రాముల బంగారం, రూ.1,57,91,946 బ్యాంకు డిపాజిట్లున్నాయి. ఆయన భార్య ప్రణీత రెడ్డి పేరిట మహేశ్వరంలో ఉన్న రాజపుష్ప ఫామ్స్ విలువ 4.48 కోట్లు. ఆమె వద్ద 3.49 కోట్ల విలువైన 3.332 గ్రాముల బంగారు, 2 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయి.

బీఆర్ఎస్‌కు 2 సీట్లూ రావు

వస్తే మంత్రి పదవికి రాజీనామా: మంత్రి కోమటిరెడ్డి
సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా
కోమటిరెడ్డికి సీఎం అయ్యే అర్హతలున్నాయి: మంత్రి ఉత్తమ్
రఘువీర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ

హైదరాబాద్: ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు రెండు ఎంపీ సీట్లు కూడా రావని, ఒక వేళ వస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేస్తామని, మహిళలకు రూ.2500 పథకం అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ రెండు పథకాలు అమలు చేస్తే కేసీఆర్ రాజకీయాలు మానుకొని ఇంట్లో కూర్చుంటారా? అని ప్రశ్నించారు. నల్లగొండలో బుధవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న మోదీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పి మోసం చేస్తే.., ఇక్కడ కట్టె పట్టుకొని వస్తోన్న కేడీ ఏపీ రాష్ట్ర సీఎం జగన్‌తో దోస్తానా చేసి సాగర్, శ్రీశైలంను ఎండబెట్టారని విమర్శించారు. తెలంగాణ కోసం నిజాయితీగా కొట్లాడింది తామేనని అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా, మంత్రులుగా తామంతా ఒక జట్టులా పని చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఉద్యోగాలివ్వలేదని, రేవంత్ సీఎం అయ్యాక మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. 'ప్రియ మిత్రుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బంగారు భవిష్యత్ ఉంది. ఆయనకు సీఎం పదవి నిర్వహించే అన్ని అర్హతలున్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలతో నేనూ పూర్తిగా ఏకీభవిస్తున్నా. కోమటిరెడ్డికి నా శుభాకాంక్షలు. అభినందనలు' అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీతో రఘువీర్‌ను ఎంపీగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదని, దేశంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర ప్రధాని మోదీది అని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని జోస్యం చెప్పారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతో నల్లగొండ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కేసీఆర్ వల్లే రాష్ట్రంలో నీటిపారుదల శాఖ నాశనమైందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని సెంట్రల్‌లో కోర్టులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం ఒక చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. "రూ.2లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయింది. ఇప్పుడు నేను రిపేర్ చేస్తానంటే ఇది జోక్‌గా ఉంది. మీ అవగాహనరాహిత్యం, మీ అవినీతి వల్ల, మీ కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ నాశనమయ్యాయి. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను రక్షించలేని అసమర్థ ముఖ్యమంత్రి కేసీఆరే"అని ఉత్తమ్ మండిపడ్డారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం ఇప్పటికే 7111 కేంద్రాలను ప్రారంభించామని గుర్తు చేశారు. "కేసీఆర్‌కు నాలెడ్జ్ ఉందనుకున్నా. నిన్న ఒక చానెల్‌తో ఏం మాట్లాడిండో, ఎందుకు మాట్లాడిండో అర్థం కాలేదు. ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ లేదనిపిస్తోంది. అయినా బిడ్డ జైల్లో ఉంటే... ఏ తండ్రి పరిస్థితి అయినా ఇలాగే ఉంటుంది" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎసకు 8 సీట్లు కాదుగదా... 8 నుంచి 12 సీట్లలో డిపాజిట్లు కూడా రావని స్పష్టం చేశారు.

కేసీఆర్ వల్లే నీటిపారుదల శాఖ నాశనం

పంద్రాగస్టులోపు హామీలు అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

లేదంటే సీఎం రాజీనామా చేయాలి
రేపు అమరుల స్తూపం వద్ద ప్రమాణం చేద్దాం: హరీశ్‌రావు

సంగారెడ్డి: "సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్టు పంద్రాగస్టులోపు ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. అలాగే వందరోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలతో పాటు పదమూడు హామీలను కూడా అమలు చేయాలి. అప్పుడు నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి. చెప్పిన మాటకు కట్టుబడి ఉంటామని ఇద్దరం ప్రమాణం చేద్దాం. ఇందుకోసం శుక్రవారం (ఈనెల 26న) అసెంబ్లీ ముందున్న అమరుల స్తూపం వద్దకు నేను వస్తాను. సీఎం రేవంత్‌రెడ్డి కూడా రావాలి" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని ఓ హోటల్‌లో విలేకరులతో, ఖమ్మంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పార్టీ నేతల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. హామీలు అమలు చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాను పోటీ చేయనని స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధానమని పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబరు 9వ తేదీనే రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి చేయనందుకు రేవంత్‌రెడ్డి ముందుగా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించి నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికే ఒక్కో మహిళకు రూ.10 వేలు బాకీ ఉన్నారని, ఈ డబ్బులను ఎలా తీరుస్తారో, మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలనెలా ఈ డబ్బులు ఎప్పటి నుంచి వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని, ప్రజా తిరుగుబాటులో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు. బీఆర్ఎసది కుటుంబ పాలన అని విమర్శిస్తున్న ఖమ్మం జిల్లా మంత్రులు తమ బంధువులకు ఎంపీ టికెట్ల కోసం ఢిల్లీ , బెంగళూరు చుట్టూ ఎందుకు తిరిగారని ఆయన నిలదీశారు.

సవాల్ చేయడం హరీశ్‌కు అలవాటే: దామోదర

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు సవాల్ చేయడం అలవాటేనని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలే అయ్యిందని, తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఆరవ గ్యారెంటీని అమలు చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీని పక్కాగా అమలు చేస్తామని ఆయన చెప్పారు.

యాదాద్రి పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

హైదరాబాద్, ఏప్రిల్ 24: యాదాద్రి మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆ ప్లాంట్‌లో విద్యుత్తు ఉత్పత్తికి లైన్ క్లియర్ చేసింది. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ బుధవారం మినిట్స్‌ను విడుదల చేసింది. గతంలో ఈ ప్లాంట్ నిర్మాణానికి జారీచేసిన పర్యావరణ అనుమతి (ఈసీ)ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) సస్పెండ్ చేసింది. స్వదేశీ బొగ్గుతోపాటు, విదేశీ బొగ్గును ఉపయోగించేందుకు అనుమతులున్న ఈ ప్లాంట్‌ను స్వదేశీ బొగ్గు మాత్రమే వినియోగించేలా నిర్మిస్తుండటమే ఇందుకు కారణం. దీంతో ఈసీ ఉత్తర్వుల్లో పలు సవరణలు చేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సూచించింది. రాష్ట్రంలో స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచాలన్న లక్ష్యంతో గతంలో కేసీఆర్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్లలోని వీర్లపాలెంలో 4 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను నిర్మించతలపెట్టిన విషయం తెలిసిందే.

అక్టోబర్ చివరిలోగా ఉత్పత్తి షురూ
యాదాద్రి మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్ కావడంతో త్వరలో ఈ ప్లాంట్‌ను వినియోగంలోకి రానున్నది. తొలుత స్ట్రీమ్ జనరేటర్లు, ఇతర యంత్రాల పనితీరును పరిశీలించి అక్టోబర్ చివరిలోగా ఈ ప్లాంట్‌లో విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి విడతలో రెండు ప్లాంట్ల ద్వారా 1,600 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు టీఎస్ జెన్‌కో అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

రూ. 25 వేల కోట్ల స్కాంలో సునేత్రకు క్లీన్‌చిట్

ముంబై, ఏప్రిల్ 24: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సతీమణి, బారామతి లోక్‌సభ స్థానం ఎన్డీయే అభ్యర్థి సునేత్ర పవార్‌కు రూ.25వేల కోట్ల కుంభకోణంలో ముంబై పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చారు. మహారాష్ట్ర స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు (ఎంఎసీబీ)లో చోటుచేసుకున్న స్కాంకు సంబంధించిన కేసులో దర్యాప్తు చేపట్టిన ముంబై పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) ఈ ఏడాది జనవరిలోనే తుది నివేదికను సమర్పించింది. అందులోని వివరాలు తాజాగా బయటికొచ్చాయి.
ఇందులో సునేత్ర పవార్, ఆమె భర్త అజిత్‌కు సంబంధించిన లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎలాంటి క్రిమినల్ నేరం జరగలేదని.. అజిత్‌కు చెందిన జరందేశ్వర్ షుగర్ మిల్లుకు జారీ చేసిన రుణాల విషయంలో బ్యాంకుకు ఎలాంటి నష్టం జరగలేదని నివేదికలో తెలిపారు. ప్రస్తుతం ఎన్‌సీపీ చీఫ్‌గా ఉన్న అజిత్ పవార్.. గతేడాది తన వర్గంతో బీజేపీ, శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం) అధికార కూటమిలో చేరి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.కాగా సార్వత్రిక ఎన్నికల వేళ సునేత్రకు క్లీన్‌చిట్ ఇస్తూ నివేదిక బయటికిరావడంతో మహారాష్ట్ర సర్కారు, బీజేపీపై విపక్షాలు విరుచుకుపడ్డాయి. 'బీజేపీ వాషింగ్‌మెషీన్' అంటూ విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలు సమంజసమేనని.. పోలీసుల చర్యే ఇందుకు నిదర్శమని శివసేన (యూబీటీ) నేత ఆనంద్ దూబే అన్నారు.రూ.25 వేల కోట్ల కుంభకోణం గురించి గతంలో ప్రధాని మాట్లాడుతూ పవార్ కుటుంబీకులందరూ అవినీతిపరులేనని ఊగిపోయారు. ఇప్పుడు వారు బీజేపీతో కలిసిపోగానే సునేత్రకు క్లీన్‌చిట్ ఇచ్చారు. ప్రతిపక్షాలు అంటున్నట్లు 'బీజేపీ వాషింగ్ పౌడర్' వ్యాఖ్యలు నిజమేనని రుజువైంది' అన్నారు.

ఇంటర్ ఫలితాలలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం

యాదయ్య.లిసూర్యాపేట/ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): లితెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ,ద్వితియ ఫలితాలలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పెరుమాల్ల యాదయ్య మాట్లాడుతూ...ఇంటర్ ఫలితాల్లో యమ్ ఎల్ టి లో సిహెచ్ హర్షిత్ 461 మార్కులు,ఎంపీసీ విభాగంలో ఇస్మాయిల్ జాన్ 421మార్కులు, బి భార్గవి 385 మార్కులు సాధించడం తో పాటు, బైపీసీ విభాగంలో కే అఖిల 385 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈ.టి)ఎన్ శంకరాచారి 978 మార్కులు, ఎంపీసీలో బి జ్యోతిర్మయి 930 మార్కులు, సిహెచ్ తేజస్వి 929 మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందాన్ని అభినందించారు.

మతి స్థిమితం లేని యువతిపై 70 సంవత్సరాల వృద్ధుడి అత్యాచారం

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల మండల కేంద్రంలో మంగళవారం మతి స్థిమితం లేని యువతిపై అదే గ్రామానికి చెందిన రాచర్ల రాజమల్లు (70) అనే వృద్ధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం . యువతి కుటుంబ సభ్యులు ఉపాధి హామీ పనులకు వెల్లగా ఇంటిలో ఒంటరిగా ఉన్న యువతిపై కన్నేసిన ప్రబుద్ధుడు యువతిపై అత్యాచారం చేశాడని. ఇంతకు ముందు కూడా ఇదే వ్యక్తి సదరు యువతిని లైగిక వేధింపులకు గురిచేయగా కాలనీవాసులు అతనికి బుద్ధి చెప్పారు అయినా సదరు వ్యక్తులు ఏమాత్రం మార్పు రాలేదని కాలనీలో ఈ వ్యక్తి అందర్నీ బెదిరిస్తూ ఉంటాడని ఇలాంటి వ్యక్తికి తప్పకుండా శిక్ష పడేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు ఈ నేపథ్యంలో మతి స్థిమితం లేని. యువతి అన్న తల్లి ఉన్నారని అన్న గ్రామపంచాయతీలో వర్కర్ గా పనిచేస్తుండగా తల్లి ఉపాధి పనులు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకునేసరికి యువతి వికటజీవిగా పడి ఉండడం చూసిన తల్లి యువతి తన తల్లికి జరిగిన సంఘటనను వివరించింది. బాధిత కుటుంబం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సుల్తానాబాద్ సీ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసిన ఎంపీపీ

ఓదెల ./పెద్దపల్లి.ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) : మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఎంపీపీ కూనరపు రేణుకా దేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాని ఏర్పాటు చేశారు ఈ మండల సర్వ సభ్య సమావేశం లో కోరం లేనందున మండల సర్వ సభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీపీ రేణుక దేవి తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి తిరుపతి, సూపర్డెంట్ శ్రీధర్ సీనియర్ రికార్డ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి జీలకుంట ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి మండల కోఆప్షన్ సభ్యులు షాహిద్ ఆలీ. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి గెలుపుకు సైనికునిగా పనిచేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు చెందుపట్ల సునీల్ రెడ్డి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: బీజేపీ అభ్యర్థి గోమాత్తి శ్రీనివాస్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి భారీ మెజారిటీ తో గెలుపుంచుకోవాలని బీజేపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు..బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని బి ఎం స్ కార్యాలయంలో రామగిరి మండల బిజెపి శక్తి కేంద్రాలు, బూతు అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గెలుపే దశగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ని గెలిపించే దశగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి దేశ భవిష్యత్తు కోసం బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని అన్నారు ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేసే దశగా భూత్ అధ్యక్షులు పనిచేయాలి బిజెపి అధికారంలో ఉంటే దేశాన్ని అగ్రగామి దేశంగా తీర్చిదిద్దుతుందని ప్రజలకు సంక్షేమాన్ని చేపట్టే దశగా కేవలం బిజెపి పార్టీ తోటి సాధ్యమైతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రామగిరి మండల శాఖ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, మండల ఇన్చార్జ్ చేలువురి సతీష్, పార్లమెంట్ ఫుల్ టైమర్ స్వామి, అసెంబ్లీ ఫుల్ టైమర్ నరేందర్ కుమార్, మెరుగు శ్రీకాంత్, పిడుగురాళ్ల రేణిగుంట్ల విజయ్, గుండ్రాతి మల్లన్న, కొప్పుల క్రాంతి, పొన్న మౌనిక, నందిని, పోన్నం శివ తదితరులు పాల్గొన్నారు.

కల్వ చర్ల లో ముగిసిన సప్తహం

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల ప్రముఖ పుణ్యా క్షేత్రమైన ఉమ మహేశ్వర స్వామి ఆలయం లో శివ రామ కృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో సప్తాహం వేడుకలు బుధవారం ముగిశాయి. వేడుకలు ఏడు రోజుల పాటు వైభవోపేతంగా కొనసాగాయి. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి భజన, సంకీర్తన నిర్వ హించారు. ఆలయ కమిటీ,దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య ఆధ్వర్యంలో శివ రామ కృష్ణ భజన మండలి సభ్యులకు, అలాగే ఏడు రోజులుగా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. ఆలయ పరిసరాల్లో సేవలు అందించిన వలెంటర్ లను కూడా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు



- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -24 అక్షరం న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95 , ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్. శ్రీనిధి జిల్లా టాపర్ గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని, అదే విధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500 మార్కుల గాను 493 మార్కులు, మరో విద్యార్థిని కే.స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు .

అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్సరంలో ఎంపిసి 470 మార్కులకు గాను సిహెచ్.సాహిత్య, ఆర్. వైష్ణవి లకు 441 మార్కులు, టి.సౌజన్య 430 మార్కులు, బైపిసి 440 మార్కులకు గాను బి.మనుష, ఎన్.హర్షిత, ఎం.లిపిక 432 మార్కులు, కే.గ్రేస్ 430 మార్కులు సాధించారని అన్నారు.

ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు గాను ఎన్.అక్షిత 972 మార్కులు, కె.లతా దేవి 935 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు గాను ఎం.డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రైవేటు ఆసుపత్రులలో సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి

- డి.ఎం.అండ్ హెచ్.ఓ. ప్రమోద్ కుమార్
- అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు
- లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ చట్టరీత్యా నేరం

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -24 అక్షరం న్యూస్: ప్రైవేట్ ఆస్పత్రులలో సి సెక్షన్ ప్రసవాల సంఖ్య తగ్గించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్లినికల్ ఎస్టాబ్లిషిమెంట్ యాక్ట్ ఎం.టి.పి యాక్ట్, పిసి%డ%పి.ఎన్.డి.టి. యాక్ట్ ప్రకారం సి సెక్షన్ ప్రసవాలపై ప్రతి నెల కమీషనర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారుసమీక్ష నిర్వహిస్తున్నారని అన్నారు . నార్మల్ ప్రసవాలను ప్రోత్సహించాలని, సి-సెక్షన్ 50 శాతం కంటే తక్కువ తగ్గించాలని, సరియైన కారణం లేకుండా సి-సెక్షన్ చేసిన డాక్టర్ల పై చర్యలకు మెడికల్ కౌన్సిల్ కు సిఫారసు చేస్తామని అన్నారు.

జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ఆల్లోపతి, ఆయుష్ సంబందిత ఆసుపత్రులు, క్లీనిక్ లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్, రిన్యూవల్ చేయించుకోని ఆసుపత్రులలో రెగ్యులర్ గా కాని, కన్సల్టేంట్ గా ఎవరైన డాక్టర్లు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకునే విధంగా మెడికల్ కౌన్సిల్ కు సిఫారస్ చేస్తామని అన్నారు.

ఏదైనా స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ చేయడం, యంటి.పి. యాక్ట్ కు విరుద్దంగా గర్భస్రావాలు చేయడం లాంటివి చేయకూడదని, అలా చేయడం పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్ , యం.టి.పి. యాక్ట్ ప్రకారం నేరం, వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రూపాయలు జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు.

ప్రైవేటు ఆసుపత్రిలో రిజిష్టర్ కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్, 2డి ఎకో పరీక్షలు నిర్వహించడం పిసి%డ%పి.ఎన్.డి.టి యాక్ట్ చట్ట ప్రకారం నేరమని, జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో కొంతమంది స్పెషలిస్ట్ డాక్టర్ (విజిటింగ్ డాక్టర్) జిల్లా సందర్శన సమయంలో అనధికారికంగా (అనుమతులకు విరుద్దంగా) 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తున్నారని జిల్లా యంత్రాంగం ధృష్టికి వచ్చిందని, పొర్టబుల్ స్కానింగ్ మిషన్ అనుమతి లేకుండా ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తీసుకొనిపోయి వినియోగించడం చట్ట ప్రకారం నేరమని, సంబందిత ఆసుపత్రి పైన, ఉపయోగించిన వైద్యుని పైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, జిల్లా సందర్శనకు వచ్చు స్పెషలిస్టు డాకర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని లేనిచో పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్ చట్టం క్లినికల్ ఎస్టాబ్లిషిమెంట్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను కల్పించాలని ఎంపీడీవో ఎన్.వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రసూల్ పల్లి, మల్లారం, వీర్లగడ్డ తండా గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను, నర్సరీలను ఏపీఓ కుమారస్వామి తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు పలు సూచనలు చేశారు.

ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కూలీలు అత్యధిక వేతనం పొందే విధంగా పనులు చేపట్టాలని, కూలీలకు త్రాగునీరు, కనీస సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పట్టాలని,మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె. సదానందం,జి.రాజు, డి. శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- ధర్మారం, దొంగతుర్తి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 24 అక్షరం న్యూస్: ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండల కేంద్రంలో, దొంగతుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుంపుల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): ఓదెల మండలంలోని పెద్దపల్లి జిల్లా సరిహద్దు అయిన గుంపుల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బొద్దుల గంగయ్య ఈ సందర్భంగా చెక్పోస్ట్ పర్యవేక్షణను పూర్తిగా పరిశీలించారు అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రతి ఒక్క వాహనాన్ని చెక్ చేయాలని సూచించారు ఎలాంటి వాహనాన్ని వదలకుండా ప్రతి ఒక్క వాహనాన్ని జాగ్రత్తగా పరిశీలన చేసి పంపించాలని ఆదేశించారు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఎవరినైనా ఉపేక్షించేది లేదని అన్నారు

శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్: శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యుడు ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని బుధవారం వారసంతలో కూరగాయల వ్యాపారులకు, వినియోగదారులకు మజ్జిగ పంపిణీ చేసి ఈ వేసవి కాలం చివరిదాకా మజ్జిగ పంపించేస్తానని హామీ ఇచ్చారు . అలాగే 8ఇంక్లైన్ కాలనీ వార సంతలో గత పది సంవత్సరాలుగా వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అలాగే సెంటినరి కాలనీలోని వారసంతలో కూడా ఈ వేసవికాలం మజ్జిగ పంపిణీ చేస్తామని చెప్పారు. అలాగే నిమ్మకాయ సోడా అమ్మే వ్యక్తికి గొడుగు డొనేట్ చేయడం జరిగింది.. అనంతరం సెంటినరీ కాలనీలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్ హెూమియో డాక్టర్ సౌజన్యంతో వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అనంత రాములు, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బొద్దు వినయ్ కుమార్, గండి శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, బన్నీ, పవన్ తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజ కుసుమంజాలి సూర్య

మహబూబాబాద్ జిల్లా/ కోత్తగూడ/ ఏ(పిల్ 24(అక్షరం న్యూస్): కోత్తగూడ మండలంలో ఎంచగూడ కు చెందిన వాసం లక్ష్మయ్య లక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు సందీప్ వివాహం అంజలితో జరిగిన మూడుముళ్ల అనురాగ బంధం వివాహ వేడుకల్లో నూతన వధూవరులను మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, భానోత్ విజయ రూఫ్సింగ్ ఎంపీపీ కొత్తగూడ, మల్లెల రణధీర్ సర్పంచ్ కొత్తగూడ గోంది రాజు యూత్ మండల కార్యదర్శి, కార్యకర్తలు దితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 24 అక్షరం న్యూస్/నర్సంపేట పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు దేశి సాయి పటేల్-అక్షర లా కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు లిఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీభారతి, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు నాడెం నాగేశ్వరు, నాంపెల్లి వెంకటేశ్వర్లు, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, బిట్ల మనోహర్, గద్ద జ్యోతి, మేడం కుమార్, ఎరుకల రమేష్, తదితరులు పాల్గొన్నారు..లి

చికిత్స పొందుతూ నవ వధువు మృతి



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్): మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామ శివారులో గత రెండు రోజుల క్రితం కారు అదుపుతప్పి కన్వర్ట్ లో పడ్డ ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా అందులో స్వాతి అనే నూతన వధువు చికిత్సపొందుతూ మృతి చెందింది. హనుమకొండకు చెందిన రిటైర్డ్ ఎస్సై దామెర సురేందర్ (65) కుమారుడు దామెర తిలక్ (36) వివాహం జనగామ జిల్లా నర్మెట మండలం వెల్దండి గ్రామానికి చెందిన గూటం యాదగిరి కూతురు స్వాతి(29)తో ఈ నెల 21వ తేదిన జరుగగా నూతన దంపతులను వేములవాడ దర్శనం చేయించడం కోసం సురేందర్, సురేందర్ భార్య కౌసల్య (55), పెళ్ళికూతురు స్వాతి స్నేహితురాలు విద్యతో కలిసి ఐదుగురు కారులో సోమవారం ఉదయమే వేములవాడకు వెళ్ళి నూతన వదూవరులైన తిలక్,స్వాతికి దర్శనం చేయించుకుని అందరూ కలిసి మధ్యాహ్నం తిరిగి వస్తున్న క్రమంలో గట్టుదుద్దెనపెల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న కన్వర్ట్ లో కారు టైరు పగలడంతో కారు అదుపుతప్పి పడిపోగా కారులో ప్రయాణిస్తున్న అందరి తలలకు గాయాలవడంతో స్థానికులు గుర్తించి 108వాహనం ద్వారా కరీంనగర్ లోని అపోలో ఆస్పత్రికి తరలించగా పెళ్ళికూతురు స్వాతి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందింది. మృతురాలు సోదరుడు గూటం రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు.

నేను సింగరేణి కార్మికున్ని, కింది స్థాయి నుంచి కష్టపడి పైకి వచ్చిన వాన్ని

- నేను సాదాసీదా మనిషిని, నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు
- ఎప్పుడూ ప్రజలతో మమేకమైన ఉండేవాన్ని
- బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో రానున్న లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో రామగుండం మాజీ 8 ఇన్ క్లైన్ లో ప్రచారం నిర్వహించి అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం నిర్వహించి, మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో కొప్పుల మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన కెసిఆర్ ముఖ్యమంత్రి గా కెసిఆర్ అయిన తరువాత దండుగ అన్నా వ్యవసాయాన్ని పండుగ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు.

ఇప్పుడు అసాధ్యం కాని, హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో చూస్తే మళ్లీ 60 సంవత్సరాలు వెనక్కి పోయినట్లు ఉంది. ఆశ పడటం తప్పు కాదని, మోసం చేయడం తప్పు అది కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు.

నమ్మించి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ..

కాంగ్రెస్ పార్టీ డ్రామా కంపెనీ.. ఈ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అనుకున్నాం కాని, ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిందని ఆగస్టు 15 ఇస్తాం అని ముఖ్యమంత్రి గారే దేవుని పై ప్రమాణం చేస్తున్నారు

ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం ఇస్తా, అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ జీతాలు వేస్తుందో.. ప్రజలు గమనిస్తున్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ పరిపాలన రైతు బంధు అడిగితే చెప్పు తీసి కొడతా అంటున్న మంత్రులు ముఖ్యమంత్రి గారు, పూర్తిగా స్పృహ కోల్పోయి మాట్లాడుతున్నారు..

ఈ అబద్దాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ని గ్రామ గ్రామాల్లో నిలదీసే రోజులు రానున్నాయన్నారు.

ఇప్పుడు ప్రజలకు అర్థం అవుతుంది, ఎప్పుడూ బిఆర్ఎస్ పార్టీని ఎందుకు పోగుట్టుకున్నామని బాధపడుతున్నారు.

టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని కార్యకర్తలు అధైర్య పడవద్దన్నారు.

కాళేశ్వరం అంటే కెసిఆర్.. కెసిఆర్ అంటే కాళేశ్వరం, కాళేశ్వరం ప్రాజెక్టు ను కావాలని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ..

నేను సింగరేణి కార్మికున్ని, కింది స్థాయి నుంచి కష్టపడి పైకి వచ్చిన వాన్ని, నేను సాదాసీదా మనిషిని, నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు ఎప్పుడూ ప్రజలతో మమేకమైన ఉండేవాన్ని ఈ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ గెలవచ్చు కాని అది నా గెలుపు కాదు.. మీ అందరి గెలుపు.. ఈ పార్లమెంటరీ పరిధిలో ప్రజల కోసం ఈ గెలుపు కావాలన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, ఏప్రిల్ -24: ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95 , ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్. శ్రీనిధి జిల్లా టాపర్ గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని, అదే విధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500 మార్కుల గాను 493 మార్కులు, మరో విద్యార్థిని కే.స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు . అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్సరంలో ఎంపిసి 470 మార్కులకు గాను సిహెచ్.సాహిత్య, ఆర్. వైష్ణవి లకు 441 మార్కులు, టి.సౌజన్య 430 మార్కులు, బైపిసి 440 మార్కులకు గాను బి.మనుష, ఎన్.హర్షిత, ఎం.లిపిక 432 మార్కులు, కే.గ్రెస్ 430 మార్కులు సాధించారని అన్నారు.

ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు గాను ఎన్.అక్షిత 972 మార్కులు, కె.లతా దేవి 935 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు గాను ఎం.డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యా లయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.

పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బుధవారం 12 మంది 13 నామినేషన్లు

- ఆరు రోజులు కలుపుకొని 41 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్లు

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -24 అక్షరం న్యూస్: 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి బుధవారం 12 మంది 13 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా రాచర్ల రాజేశం (రెండవ సెట్), నీరటి శంకర్ , నవీన్ నూకల (రెండవ సెట్) , దుర్గం రాజ్ కుమార్ (రెండవ సెట్), కుర్మ మహేందర్, మోటం రవీందర్, బూడిద తిరుపతి, కాశీ సతీష్ కుమార్, చందనగిరి శ్రీనివాస్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఇరుగురాల భాగ్య లక్ష్మి, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్ (రెండవ సెట్) తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను , బి.జే.పి పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసె రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఆరు రోజులు కలుపుకొని 41 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

విదేశాల్లో సెటిల్ కావాలనే వారికి అద్భుత అవకాశాలు



- ట్రినిటీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు
- అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాస్ రావు

పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 24 అక్షరం న్యూస్ : విదేశాలకు చదువుల కోసం ఉద్యోగాల కోసం వెళ్ళే విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగార్థులు అక్కడి అవకాశాలపై పూర్తిస్థాయిలో తెలుసుకున్నాకే ముందడుగు వేయాలని అన్నారు అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు ఇంటర్నెట్ వినియోగం విపరీతంగా పెరిగిన ఈ రోజుల్లో మోసగాళ్ల బారిన పడకుండా కెరీర్ని ఏ రకంగా మలుచుకోవాలో ఆయన వివరించారు పెద్దపల్లి లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావేటి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ తాము చదువుకునే రోజుల్లో సమాచారం కోసం ఎంతగానో వెతకాల్సి వచ్చేదని అంతంతగా అవకాశాలున్న తామే చదువు అనే ఒకే ఒక్క ఆయుధంతో విదేశాలకు వెళ్లి ప్రపంచవ్యాప్తంగా నేడు విజయవంతంగా కార్యకలాపాలను కొనసాగించగలుగుతున్నామని అలాంటిది నేడు అందరికీ అందుబాటులోకి టెక్నాలజీ వచ్చిన ఈ కాలంలో విద్యార్థినీ విద్యార్థులు తమ కెరీర్ ని సీరియస్గా తీసుకొని గొప్ప విజయాలు సాధించాలని కోరారు రానున్న రోజులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ లాంటి రంగాల్లో అనేక అవకాశాలు ఉంటాయని వీటిని అందిపుచ్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని కోరారు భారత యువత ఎంతో టాలెంటెడ్ అని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే విదేశాల్లో మంచి హెూదాల్లో సెటిల్ కాగలుగుతారని తెలిపారు ఈ సౌకర్యాలు లేని ఆ రోజుల్లో సక్సెస్ అయిన తమను గమనించైనా ఈ తరం యువత విదేశీ అవకాశాలను అందుకోవాలని అన్నారు ఇక మరో చీఫ్ గెస్ట్ గా వచ్చిన ఇంటర్నేషనల్ కౌన్సిలర్ ఎడ్యుకేషనలిస్ట్ అయిన విక్ గాఫ్ని డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ లా ఫర్మ్ కావేటి ఇంటర్నేషనల్ మాట్లాడుతూ ఏ దేశానికి వెళ్లిన అక్కడి చట్టాలను గౌరవించాల్సి ఉంటుందని అందుకే అక్కడికి వెళ్లే ముందే ఆ దేశానికి సంబంధించిన అన్ని వివరాలను తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు.

తప్పుదారి పట్టించే ప్రకటనలను నమ్మకుండా నిజంగా ఆయా దేశాల్లో ఉన్న విద్యా ఉద్యోగ అవకాశాలను సరైన మార్గంలో తెలుసుకొని నిర్ణయం తీసుకోవాలని కోరారు తల్లిదండ్రులు సైతం ఏదో విధంగా తమ పిల్లలను ఫారిన్ పంపించాలనే తాపత్రయం మంచిది కాదని ఏదైనా తప్పుడు దారిలో నడిస్తే వారి కెరీర్ పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు ఈకార్యక్రమంలో కళాశాల డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ నల్లగొండ వివేక్ అల్లా రాధిక చిలుక అవినాష్ ఆదిత్య అసిబుద్దిన్ ఏవో సురేష్ రాజిరెడ్డి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్ డాక్టర్ నటరాజ్ స్వాతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా అభివృద్ధి మా లక్ష్యం



- అది మా గెలుపుతోనే సాధ్యం..

- బిజెపి జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్): భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తాండ వినోద్ రావు గెరిపే లక్ష్యంగా మండలంలోని గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తల్లాడ, నారాయణపురం, అంబేద్కర్ నగర్, రెడ్డిగూడెం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం .. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు తో పాటుగా జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా పాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ నరేంద్ర మోడీ ఈ దేశానికి మరొకసారి ప్రధానమంత్రి కావాలని ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇంకా అభివృద్ధి చెందాలంటే మీ ఓటు నరేంద్ర మోడీ అభ్యర్థి అయిన శ్రీ తాండ్ర వినోద రావు గారికి వేయాలని ఎంతో వెనుక బడినటువంటి మన ఖమ్మం జిల్లాకు తాండ వినోద్ రావు ని గెలిపిస్తే కేంద్రం నుంచి అధిక నిధులతో జిల్లాను పారిశ్రామిక వ్యవసాయక రంగాల అభివృద్ధిలో ముందు ఉంచుతారని తెలియజేశారు. విద్యాధికుడు సామాజిక సామాజిక సేవే లక్ష్యం గల మన అభ్యర్థి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పరచాలని ఎంతో కృతనిజయముతో ఉన్నారని మన ఖమ్మం మన బిడ్డల బాగోగుల కొరకు ఈ ఒక్కసారి మోదీ సైనికుడైన మన తాండ్ర వినోద్ రావు కి మీ యొక్క పవిత్రమైన ఓటు వేసి వినోద్ రావు ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ఓట్లు అడుగుతూ ఇంటింటి ప్రచారం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు నన్నపనేని శారదా, మండల ప్రధాన కార్యదర్శి గాధె కృష్ణారావు, నాయకులు చౌడ నాగేశ్వరరావు, ఎన్ శ్రీహరి, రవితేజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలు

ఖమ్మం/తల్లాడ
ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్):

తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మిట్టకోల చంద్ర మౌళి ఆధ్వర్యంలో పంచాయితీ రాజ్ దివస్‌లి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుచున్న పనులు అనిర్వచనీయం అని ఇదొక అత్యవసర విభాగం వలే అన్ని వేళలా ప్రభుత్వం చేపడుతున్న అన్ని పనులను ప్రజలకు చెరవేయుటలో ప్రముఖ పాత్ర పోషిస్తు%శీ%ది అని, అన్ని పథకాలు పేద ప్రజలకు అందజేసే ఇట్టి పంచాయితీ రాజ్ విభాగంలో పని చేయడం అదృష్టంగా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కొనియాడారు.

అనంతరం కేక్ కట్ చేసి మండల పరిషత్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఏపీఓ కోటయ్య, పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం...

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్): ఇంటర్మీడియట్ బోర్డు బుదవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం అర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థులు తమసత్తా చాటి ఉత్త మ ఫలితాలు సాధించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో ఎంపీసీ ద్వితీయ సంవత్సర%శీ% లో యు. హరిక 983/1000, సిహెచ్ .కార్తికేయ 980/1000, ఏ . యువరాజ్ 964/1000, బైపిసి లో ఎం.హాసినీ 970/1000,వి. ఇందుషా 959/1000, డి.శ్రీ చరిత 956/1000 మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా మొదటి సంవత్సరం సి ఈ సి లో పి. కార్తీక్ 468/500,ఎంపీసీలో ఎస్.భువనేశ్ బాబు 453/470,బైపీసీ మొదటి సంవత్సరం లో కె. రాకేష్ 413/440, మార్కులు సాధించి నట్లు కృష్ణ వివరించారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జి టి.ఉపేందర్ లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రాంతి జూనియర్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు..

అభినందించిన డైరెక్టర్ సంయోగిత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్..

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్): ఇంటర్ ఫలితాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఇంటర్. సిఇసి విభాగంలో ఎం.గౌతమి 464/500, ఎం. శ్రావణి 444/ 500, ఎన్. భవాని 436/500 సిహెచ్. సౌజన్య 428/500 హెచ్ఇసి విభాగంలో ఎండి.ఫరీనా 436/500,ఎంపీసీ విభాగంలో ఎస్కే .సానియా 448/470, ఎస్ కే .రియాజ్ 440/470 బైపీసీ విభాగంలో జి. భాగ్యలక్ష్మి 422/ 440 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని, రెండవ సంవత్సరం ఫలితాలలో సిఈసి విభాగంలో షేక్ .రిజ్వాన 945/ 1000 ఎంపీసీ విభాగంలో షేక్ .మైఖూబి 938/ 1000, షేక్ .హర్షద్ 908/ 1000 బైపిసి విభాగంలో బి. షారోను 880/ 1000 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, పీవో లింగారావు, వేణు ,నాగలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల టెక్నికల్ వర్క్‌షాప్ ముగింపు

పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఇన్ హెచ్ టి ఎమ్ ఎల్ 5 మరియు సి ఎస్ ఎస్ 3 అను అంశం పై మూడు రోజుల వర్క్ షాపు విజయవంతంగా ముగిసింది. టాస్క్ యొక్క ట్రైనర్ బి. సిరి చందన గారు మాట్లాడుతూ ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఇన్ అను అంశం ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధమైనదని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకొనుటకు తమ కళాశాల యొక్క లాబరేటరీ అధునాతనమైన మార్పులకు అనుగుణంగా నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా వర్క్ షాప్ లలో పాల్గొనడం వలన తమ యొక్క నైపుణ్యం మరియు పోటీ తత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో వర్క్ షాప్ లు ఎంతగానో కీలకంగా మారుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల ఏవో పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కన్నం వెంకటేశ్వర్లు వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్

వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా కోదండ రామాలయం లో మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ లిఅజ్మీరా సీతారాం నాయక్ పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఒద్దిరాజు రామచంద్ర రావు నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డా. గోగుల రానా ప్రతాపరెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, నర్సంపేట పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ,ఖానాపూర్ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ మాజీ పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, మండల కార్యదర్శి బూడిద ముకేశ్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ, బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు పరిష్కరిస్తా..

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి ఆనుకొని ఇరువైపులా ఉన్న సెటర్లు రోడ్డు మరమ్మతులతో రోడ్డు ఎత్తు ఎక్కువ పెరగడంతో షాపులు కిందికి అయినందున షాపులు ఎత్తు పెంచుకోనుటకు, విద్యుత్తు లైన్ ను షాపులకు అడ్డులేకుండా మార్చుటకు కొరకు బుధవారం షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి సింగరేణి ఆర్జి- 3 జియం సుధాకర్ రావు తో మాట్లాడి షాపులను ఎత్తి పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని జిఎం ఆదేశించారు.. అనంతరం షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు మంత్రి ని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య, కాంగ్రెసు నాయకులు తోట చేంద్రయ్య ముస్త్యాల శ్రీనివాస్ బర్ల శ్రీనివాస్ కాట%శీ% సత్యం తదితరులు పాల్గొన్నారు..

నూతనవధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 24: మండలంలోనిఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కావటి రాజయ్య కూతురు వివాహ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండల మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్ల రవిగౌడ్, నామాల బుచ్చయ్య, మేకల నరేందర్, గాదే రమేష్, అంజిరెడ్డి, అల్లిబిల్లి కృష్ణ, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా దేవులపల్లి నవీన్‌కుమార్

మెదక్, బ్యూరో, హత్నూర, ఏప్రిల్,24(అక్షరం న్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతగా దేవులపల్లి నవీన్ కుమార్ హైదరాబాద్ లో డాక్టర్ దేవులపల్లి రామాంజిరావు కళామందిరం స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న దేవులపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ నేను చేసిన సేవా కార్యక్రమంలో గుర్తించి నాకు నేషనల్ అవార్డు రావడంతో సంతోషకరంగా ఉంది స్ఫూర్తి సర్వీస్ సొసైటీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆకుల రమేష్ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఒక ప్రకటనలో తెలిపారు.

పలు శుభకార్యాలకు హాజరైన మాజీ శానసభ్యులు

వరంగల్ జిల్లా/సర్పంపేట డివిజన్/ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: నల్లబెల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కోటిలింగాచారి కుమారుడు లి'ప్రణీత్ – శ్రీలక్ష్మి'లి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను, దుగ్గొండి మండలం, చంద్రాయ్యపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కామిడీ మల్లారెడ్డి కూతురు వివాహ వేడుకకు హాజరైన నూతన వధూవరులను,నల్లబెల్లి మండలం, ముచ్చి%శీ%పుల గ్రామానికి చెందిన శ్రీమతి/మేకల స్వప్న – తిరుపతి"లి దంపతుల కుమార్తె లి'అఖిల – రాజేష్'లి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను, నల్లబెల్లి మండలం, లెంకాలపల్లి గ్రామానికి చెందిన లి"శ్రీమతి/శ్రీ. నానబోయిన కమల – రాజయ్య దంపతుల కుమార్తె లి'ప్రియాంక – రాజ్ కుమార్'లి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను,నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన లి"శ్రీమతి/శ్రీ. తడక పుష్పలీల – అశోక్ గౌడ్"లి దంపతుల కుమార్తె లి'బిందు – ఆకాష్'లి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు, దుగ్గొండి వైస్ ఎంపిపి, మండల నాయకులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా..

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో మండలంలోని కేజీబీవీ, ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. కేజీబీవీ విద్యార్థులు మండల స్థాయిలోనే మంచి ఫలితాలు సాధించారని ఎస్ ఓ జ్యోతి తెలిపారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం జె.స్వాతి 449, ద్వితీయ సంవత్సరం సిహెచ్. శ్రీవల్లి 964 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ఎన్. సౌజన్య 423, జి. కీర్తన 948 మార్కులు సాధించారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపీసీ విభాగం లో ప్రథమ సంవత్సరం కె. మైత్రి 451, ద్వితీయ సంవత్సరం టి. శ్రీలేఖ 960 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ప్రథమ సంవత్సరం పి. పూజిత 431, ద్వితీయ సంవత్సరం ఎండి. అతియ 955 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బండి కుమార్ శాలువాతో సత్కరించి, అభినందించారు.

గ్రామ పంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 24 అక్షరం న్యూస్: వేసవి నీటి సదుపాయాల కల్పన దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పేర్కొన్నారు. బుధవారం నాడు బుధవారం పేట గ్రామానికి ఆకస్మికంగా సందర్శించి త్రాగునీటి వసతలను , పారిశుధ్య పనులను పరిశీలన చేస్తూ మిషన్ భగీరథ నీటిని సక్రమంగా వినియోగించాలని మరియు వడగాలులు తీవ్రంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి వడగాలుల దృష్ట్యా ప్రతి గ్రామంలో చలి వేంద్రం లను నిర్వ హించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మంథని డి ఎల్ పి ఓ శంకర్, ఎంపీవో సమ్మిరెడ్డి, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

ఓటు ఎందుకు వేయాలి ఓటుకు ఉన్న విలువ ఏమిటి ?

- అక్షరం విశ్లేషణ

ఓదెల/ పెద్దపల్లి. ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్): దేశంలో ఓటు ఎందుకయ్యాలి ఓటుకు ఉన్న విలువ ఏమిటి ఓటును ఎందుకు హక్కుగా కల్పించారు. భారత దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో వుంచకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది.. ఓటు హక్కు, ఓటు విలువ ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యం కలిగించి ఓటర్లతో సదస్సులు కళాశాల విద్యార్థులు యువతతో ర్యాలీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత' అనే నినాదంతో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహించింది.భారత్ రాజ్యాంగం 326 ఆర్టికల్ ప్రకారం 18 ఏళ్లు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించారు. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మనదేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు అందరికీ వజ్రాయుధం అయింది. ప్రభుత్వాల ఏర్పాటులో ఓటర్లు క్రియాశీలక పాత్ర పోషించడం కోసం ఓటు సామాన్యుని గొంతుకైంది. ఓటు ద్వారా ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కు ఓటర్లకు సంక్రమించింది. ఓటు హక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కలిగి తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం ఓటు ద్వారా ప్రజలకు ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వభౌమాధికారం వుంటుంది. ఓటు హక్కు ద్వారా 5 ఏళ్ళకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తారు. ప్రజలే ప్రభువులు అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజల చేత ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం ప్రజాస్వామ్యం అని నిర్వచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి తో పనిచేస్తూ ఓటరు నమోదు ఓటరు జాబితా తయారు దేశములో చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.ఓటు హక్కు నిర్లక్ష్యం తోదేశంలో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు. 1952 లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు

ఓటే వజ్రాయుధం... ఓటు వేయకపోతే?

మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2019 నాటికి 17వ లోకసభ ఎన్నికల్లో67 శాతం మంది ఓటు వేశారు. మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి.ని యువత దేశ భవిత, దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలి అదేమిటో కానీ యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఓటు వేయడంపై ఆసక్తి చూపడం లేదు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో తక్కువ వుంటుంది. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు ఓటింగ్ పై ఆసక్తి చూపడం లేదు. ఓటింగ్ రోజును సెలవు దినంగా పాటిస్తూ విహార యాత్రలకు వెళ్తున్నారు. నోటుకు ఓటు ప్రజాస్వామ్యానికి చేటు ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నారు. రాజకీయ పార్టీలు హామీల హెూరులో హర్రసు పాట పాడుతూ ఓటర్లను హైరానాకు గురిచేస్తూ ఓటు బ్యాంకుగా వాడుకొని ఎన్నికల్లో గెలిచి అధికార దాహంతో రాజకీయాలను వాణిజ్యపరం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎక్కువఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితులు ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి.

ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కును కోల్పోతారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో వుంటుంది. ఆ నాయకుల తలరాత మార్చేది ఓటు కాళోజీ అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడాలి ప్రజలకు ఇప్పటివరకు ఏమిచేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ వంతులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొని అవినీతి రహిత' నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి. దేశ భవిష్యత్తు, అభివృద్ధి ప్రభుత్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చెయ్యాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చూయిస్తున్న శ్రద్ధకంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం ఈవిఎంల ఉపయోగం ఎన్నికల విధానం ఎన్నికల అక్షరాస్యత మీద దృష్టి పెట్టాలి. రాజకీయ పార్టీలు యువత విభాగం ఆధ్వర్యంలో ఓటు నమోదు ఓటరు గుర్తింపు ఆధార్ కార్డుతో ఓటరు కార్డు అనుసంధానం దొంగ ఓటర్ల గుర్తింపు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి. ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తికి శిక్షణ తరగతులు నిర్వహించాలి. ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చెయ్యాలి.

ప్రభుత్వం నిర్బంధ ఓటు హక్కును కలిపించాలి

ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌరసమాజం యువత మహిళా సంఘాలు స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్య పరచాలి. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారత దేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడిత వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందటానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గం అని పేర్కొ న్నారు. ప్రతి ఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్న ఓటు వేయడానికి సిద్ధంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానంగా వర్ధిల్లాలి ఓటు వేద్దాం ప్రజాస్వామ్య పరిపుష్టికి పాటుపడుదాం అని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలి.

మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్): భద్రాచలంలోని మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విజయదుంధిబి మోగించారు. %వీూ౨ఔ(ఖీ%) మొదటి సంవత్సరంలో డి. శ్రీజ 500ల మార్కులకు గాను 477, బి. మౌనిక 500ల మార్కులకు గాను446. %మీూ% మొదటి సంవత్సరంలో ఏ.సౌమ్య 500ల మార్కులకు గాను 451, బి. భవ్య రమ్య శ్రీ 500ల మార్కులకు గాను 426. %వీూ౨ఔ(ఖీ%) రెండవ సంవత్సరంలో ఏ. అమృత 1000ల మార్కులకు గాను 923, ఎం. పావని 1000ల మార్కులకు గాను 869%మీూ% రెండవ సంవత్సరంలో డి. వరలక్ష్మి 1000ల మార్కులకు గాను 898, బి. శ్రీజన్య 1000ల మార్కులకు గాను 876, ఎస్ కె. సాజహాన్ పాషా 1000ల మార్కులకు గాను 842 సాధించారు. వీరిని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ డాక్టర్.ఎస్ ఎల్ కాంతారావు , డైరెక్టర్ ఎస్ ఎన్ వి రామారావు మేమెటోస్ అందజేసి అభినందించారు.

నంబూరు మధుసూదన్ మృతి తీరనిలోటు..

- లయన్స్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధులు సంతాపం..

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్): లయన్స్ క్లబ్ డిస్టిక్ వైస్ గవర్నర్ నంబూరి మధుసూదన్ రావు గుండెపోటుతో తిరిగిరాని లోకాలకు వెళ్లటం ఎంతో బాధాకరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. బుధవారం ఆయన మృతి పట్ల మాట్లాడుతూ ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధ సేవలు అందించిన మధు భౌతికంగా దూరమైనప్పటికిని శాశ్వతంగా మన హృదయాల్లో నిలిచిపోతారు అని తెలంగాణ రాష్ట్ర దాల్మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా దక్షిణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వివిధ దేవాలయాలకు చైర్మన్గా వివిధ ట్రస్టులకు మెంబర్గా లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా, జోన్ చైర్మన్గా, రీజియన్ చైర్మన్గా ప్రస్తుతం గా సేవలందించారని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారికి వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు, లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రావు తీగల మోహన్ రావు, పీడీజీ అమరేందర్ రెడ్డి, జిల్లా గవర్నర శివప్రసాద్ , యారాల ప్రభాకర్ రెడ్డి, సాతులూరు సత్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు, శ్యాం బాబు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, చింతనిప్పు వెంకటయ్య, మిట్టపల్లి సత్యం బాబు, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ముళ్ళ పాటి సీతారాములు, కట్ట కృష్ణార్జునరావ్, మాదినేని సునీత, ప్రసాదు , డాక్టర్ పెరుమళ్ళ కృష్ణమూర్తి ,నూకల వాసు, మిట్టపల్లి నాగి, కొప్పురావూరి వెంకటకృష్ణ ఉన్నారు.

తండ్రి కొడుకులను బలిగొన్న ఈత సరదా

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ (అక్షరం న్యూస్): తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామంలోని మానేరు జలాశయంలో తండ్రీకుమారులు నీట మునిగి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే గన్నేరువరం మండలం గుండ్లపల్లికి చెందిన చాడ రంగారెడ్డి గుండ్లపల్లిలోని ఎస్ఆర్కె పాఠశాల కరస్పాండెంట్ గా వ్యవహరిస్తున్నాడు.రంగారెడ్డికి ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకుమారుడు కుమార్ జయ కౌశిక్ రెడ్డి 8వ తరగతి, చిన్న కుమారుడు జయ చైతన్య రెడ్డి 4వ తరగతి చదువుతున్నాడు. ఎండాకాలం కావడంతో ఇద్దరు కుమారులను తీసుకుని రంగారెడ్డి వచ్చునూర్ లోని లోయర్ మానేరు జలాశయానికి ఈతకు వెళ్లాడు.ఈ క్రమంలో నీటిలో చిన్న కుమారుడు మునుగుతుంటే కాపాడే ప్రయత్నం చేస్తున్న క్రమంలో తండ్రి రంగారెడ్డి కూడా నీటిలో మునిగి తండ్రి కుమారులిద్దరూ మృతి చెందారు. ఒడ్డున ఉన్న పెద్ద కుమారుడు ఫోన్ ద్వారా తల్లికి జరిగిన సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గుండ్లపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఘటనకు సంబంధించి మృతుడి సోదరుడు చాడ సత్యనారాయణ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపారు.

పోటా పోటీగా ఇద్దరు కాంగ్రెస్ నేతల నామినేషన్లు..

- ఇద్దరిలో కాంగ్రెస్ బిఫామ్ ఎవరికి..?
- ఉత్కంఠను రేపుతున్న కరీంనగర్ ఎంపీ స్థానం
- అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్):కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ప్రవీణ్ రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన అల్లిరెడ్డి అనుచరులు పాల్గొన్నారు. ఇక కాంగ్రెస్ తరపున కరీంనగర్ ఎంపీ స్థానానికి వెలిచాల రాజేందర్ రావు రెండు రోజుల క్రితం నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇంకా ఖరారు చేయకున్నా కరీంనగర్ ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన వెలిచాల రాజేందర్ రావు, అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు. కరీంనగర్ ఎంపీ స్థానానికి పోటీ చేయబోయే అసలైన అభ్యర్థి ఎవరనేది తెలియక తలలు పట్టుకుంటున్నారు. కరీంనగర్ ఎంపీ సీటు ఎవరు నెగ్గించుకుంటారనేది చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ అధిష్టానం బీఫామ్ ను ఎవరికి కేటాయిస్తుందో వేచి చూడాల్సిందే.

- నామ నాగేశ్వరరావు
- మచ్చలేని వ్యక్తిత్వం నాది..
- మళ్లీ గెలిపించండి.. సేవ చేసుకుంటా..
- నామినేషన్ తర్వాత కలెక్టరేట్ మీడియా పాయింట్ లో మాట్లాడిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్): ఖమ్మం జిల్లా రైతు బిడ్డను ..మీ వాడిని..25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను.. రెండు సార్లు ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించడంతో పార్లమెంట్ లో జిల్లా ప్రజా వాణి ని గొంతెత్తి వినిపించి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గా నామ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మీడియా పాయింట్ లో మాట్లాడారు. మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు ప%శీ% పంపించాలని కోరుతున్నానని తెలిపారు. తెలంగాణా బిల్లు పై మొదటి ఓటు వేసి తెలంగాణ సాధించిన దగ్గర నుంచి రాష్ట్ర విభజన సమస్యలు , ప్రాజెక్టులు, నిధులు, హక్కుల సాధనకు నిరంతరం శ్రమించానని నామ చెప్పారు. కేసీఆర్ ఆశీర్వదించి, బీఫామ్ ఇచ్చి, మీ వద్దకు పంపారు.. మళ్లీ మంచి మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం పార్లమెంటు లో కొట్లాడతానని, జిల్లా గొంతుకను వెలుగెత్తి చాటుతానని చెప్పారు. మచ్చలేని వ్యక్తిత్వం ఉన్న తనను ఎవరూ వేలెత్తి చూపించలేని తనను మళ్లీ గెలిపించి, ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఇంటి లో,ఆఫీసులో కుల, మతాలు, వర్గాల కతీతంగా అందర్నీ కలుపుకుపోయి పనులు చేశానని చెప్పారు. కేసీఆర్ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు సాదించేందుకు మంచి మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని, అందరికీ అందు బాటులో ఉండే తనను ఆశీర్వదించాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

అందరివాడిని ఆశీర్వదించండి..

విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, మేయర్ నీరజ, పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609